మనసులోమాట

KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

అమరావతి

ఎన్టీఆర్	కృష్ణా	గుంటూరు
పల్నాడు	బాపట్ల	ప్రకాశం

బుధవారం 20 మే 2026 పేజీలు : 16

జూన్ మాసంలో పార్లమెంట్ లో...

మళ్ళీ పునర్విభజన చట్టం..?!



- జూన్ నెలలో మళ్ళీ పునర్విభనచట్టం తీసుకురావాలని కేంద్రం యోచన
- పార్టీలను ఒప్పించే బాధ్యత చంద్రబాబుకు అప్పజెప్పిన అమిత్‌షా
- సుధీర్ఘకాలం టిడిపి వెంట ఉన్న గ్రామాలలో గుర్తింపుకు ఆదేశం
- కొత్తగా ఏర్పడే నియోజకవర్గాలపై ప్రత్యే దృష్టి
- టిడిపి కోటలపై చంద్రబాబు ఫోకస్
- 2024లో వచ్చిన మెజారిటీ తగ్గకుండా ఉండాలని సూచన
- నిత్యం ప్రజల్లో ఉండే విధంగా కార్యాచరణ
- నియోజవర్గం రెండుగా మారుతుందని నిర్లక్ష్యంగా ఉండవద్దు
- 2029 కల్లా రాజకీయ ముఖచిత్రమే మారే అవకాశం

3లో

కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మంత్రి రామ్మోహన్ నాయుడు భేటీ

ఏపీ ఆక్వా, టెక్స్‌టైల్, పొగాకు రంగాల సమస్యలపై

సుదీర్ఘ చర్చ!

- పత్తిపై 11% దిగుమతి సుంకం రద్దు చేయండి
- ఆక్వా రైతులను ఆదుకోండి

మిగతా 3

అమరేశ్వరుని ఘాట్ల వద్ద అపవిత్రం

– మురికికూపంగా మారిన కృష్ణానది స్నానఘట్టాలు

అమరావతి మే 19 మనసులో మాట.. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అమరేశ్వర స్వామి దేవస్థానం పరిసరాల్లోని కృష్ణానది స్నానఘట్టాలు అధ్వాన్న పరిస్థితులకు చేరుకోవడంతో భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పవిత్ర స్నానాల కోసం దూరదూరాల నుంచి వచ్చే యాత్రికులకు మురికినీరు, ప్లాస్టిక్ వ్యర్థాలు, దుర్వాసనతో కూడిన వాతావరణం ఎదురవుతోంది.

పంచారామ క్షేత్రాలలో ఒకటైన అమరావతి క్షేత్రానికి నిత్యం వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. అయితే స్వామివారి దర్శనానికి ముందు పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఘాట్లకు వెళ్లిన భక్తులు అక్కడి దుస్థితిని చూసి వెనుదిరుగుతున్నారు. ఘాట్ల వద్ద నీరు నిల్వ ఉండిపోవడం, నాచు పట్టడం, చెత్త పేరుకుపోవడం వల్ల నదిలోకి దిగడానికే భక్తులు భయపడుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఈ నీటిలో స్నానం చేస్తే చర్మవ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పవిత్ర కృష్ణానది ఘాట్లు మురికికూపంగా మారినా ఆలయ అధికారులు, సంబంధిత శాఖలు పట్టించుకోవడం లేదని యాత్రికులు మండిపడుతున్నారు.

ఘాట్ల పరిసరాలను తక్షణమే శుభ్రం చేయించి, పారిశుద్ధ్య చర్యలు చేపట్టి భక్తులకు స్వచ్ఛమైన వాతావరణంలో పుణ్యస్నానాలు చేసే అవకాశం కల్పించాలని స్థానికులు, భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి అమరేశ్వరుని క్షేత్ర ప్రతిష్ఠకు భంగం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మత్స్యకారులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి - లబ్ధిదారులకు ఆర్థిక సహాయం

ఒంగోలు మే 19(మనసులో మాట).. కడలిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. ' మత్స్యకారుల సేవలో ' పథకంలో భాగంగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో ఆర్థిక సహాయాన్ని జమ చేసే జిల్లా స్థాయి కార్యక్రమం మంగళవారం ప్రకాశం భవనంలో జరిగింది. మంత్రి స్వామితో పాటు జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు (ఒంగోలు), బి.ఎన్.విజయ్ కుమార్ (సంతనూతలపాడు) ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నెల్లూరు జిల్లా కావలిలో జరిగిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో పాల్గొని మత్స్యకారులను ఉద్దేశించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన ప్రసంగాన్ని ప్రజా ప్రతినిధులతో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మత్స్యకారులు వీక్షించారు. అనంతరం మత్స్యకారులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ పెన్షన్ పొందేందుకు వయోపరిమితి తగ్గింపు, సబ్సిడీపై డీజిల్ సరఫరా, రాయితీపై పడవలు, వలలు అందజేత వంటి సంక్షేమ కార్యక్రమాలకు తమ ప్రభుత్వం మొదటి నుంచీ ఇస్తున్న ప్రాధాన్యాన్ని వివరించారు. ఏటా ఏప్రిల్ 15వ తేదీ నుంచి జూన్ 14వ తేదీ వరకు మత్స్య సంపద పెరిగేలా రెండు నెలల పాటు సముద్రంలో మిషన్ బోట్ల ద్వారా వేటపై నిషేధం ఉన్నట్లు చెప్పారు. ఈ రెండు నెలల పాటు మత్స్యకారుల జీవనోపాధి కోసం గతంలో రూ.10 వేల చొప్పున చేసే ఆర్థిక సహాయాన్ని కూటమి ప్రభుత్వం 20 వేలకు పెంచిందని తెలిపారు. ఈ విధంగా 2026 – 27 సంవత్సరానికి ప్రకాశం జిల్లాలో 8694 మంది మత్స్యకారులకు రూ.17.38 కోట్ల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం అందజేస్తున్నట్లు మంత్రి చెప్పారు. మత్స్యకారుల సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. సోనా బోట్ల సమస్యను సమర్ధంగా ఎదుర్కోవటంపై దృష్టి పెట్టామన్నారు. ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. తీర ప్రాంత గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు ఫిషింగ్ హార్బర్ ను మత్స్యకారులకు అందుబాటులోకి తెచ్చేలా తీసుకుంటున్న చర్యలే ఇందుకు నిదర్శనం అన్నారు.

ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం బీసీలకు, ముఖ్యంగా మత్స్యకారులకు అన్నివేళలా అండగా ఉంటున్నట్లు చెప్పారు. పొడవైన తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రానికి మత్స్య సంపద రూపంలో ఆదాయం రావడంతో పాటు సముద్రాన్ని నమ్ముకున్న మత్స్యకారులు కూడా అభివృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలను మత్స్యకారులందరూ వినియోగించుకోవాలని సూచించారు. మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ పథకం ద్వారా కలుగుతున్న ఆర్థిక ప్రయోజనానికి సంబంధించిన మెగా బ్యాంక్ చెక్కును మంత్రి, ఎమ్మెల్యేలు, జాయింట్ కలెక్టర్ ఈ సందర్భంగా మత్స్యకారులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా మత్స్యకార సహకార సొసైటీ అధ్యక్షుడు పేరయ్య, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

నాడు జగన్ రెడ్డి బాదుడు.. నేడు కూటమి భద్రత.. వైసీపీ ధర్నా హాస్యాస్పదం

నందిగామ మే 19మనసులో మాట.. వైఎస్సార్సీపీ ఐదేళ్ల పాలనలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తక్కువగా ఉన్నప్పటికి జగన్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా ఎాా పన్నులు, ప్రత్యేక రోడ్డు సెస్సులు విధించి ప్రజలపై భారీ భారం మోపిందని తెలిపారు. రోడ్లు వేయకుండానే ప్రజల సొమ్మును దోచుకున్నారని విమర్శించారు. నాటి ప్రభుత్వ నిర్ణయాల వల్ల పెరిగిన పన్నులను తగ్గించాలనే డిమాండ్‌తోనే తెలుగుదేశం పార్టీ పోరాడిందని కానీ నేడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై కొత్తగా ఒక్క పైసా కూడా రాష్ట్ర పన్ను విధించలేదని స్పష్టం చేశారు.

యుద్ధ పరిస్థితుల ప్రభావంతో దేశవ్యాప్తంగా జరిగిన స్వల్ప ధరల సవరణను వక్రీకరించి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేయడం వైసీపీ రాజకీయ దిగజారుడుతనానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. ప్రజానుకూల పాలన బాధ్యతాయుత ప్రభుత్వం గత ప్రభుత్వం ఐదేళ్లలో పదేపదే విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలకు కరెంట్ బిల్లుల షాక్ ఇచ్చిందని అలాగే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వశీ(2019–2024) హయాంలో పెట్రోల్ ధర లీటరుకు దాదాపు రూ. 41 వరకు పెరిగింది. 2019వరకు ప్రభుత్వం అధికారంలోఉన్న నాటికి లీటర్ పెట్రోల్ ధర రాష్ట్రంలో సుమారు రూ. 80–85 మధ్య ఉండగా, 2024 ఎన్నికల నాటికి అంతర్జాతీయ ముడిచమురు ధరల పెరుగుదల, కేంద్ర ఎక్సైజ్ సుంకం, రాష్ట్ర ప్రభుత్వ వ్యాట్ మరియు అదనపు సెస్సుల కారణంగా ఈ ధరలు లీటరుకు దాదాపు రూ. 110 వరకు చేరాయి అని కానీ నేటి కూటమి ప్రభుత్వం ప్రజలపై పైసా అదనపు భారం పడకుండా, విద్యుత్ ధరలు పెంచకుండా బాధ్యతాయుతంగా పాలన సాగిస్తోందని సౌమ్య కొనియాడారు. అంతర్జాతీయ సంక్షోభ పరిస్థితులు ఉన్నప్పటికీ రాష్ట్ర పరిధిలో ఎలాంటి అదనపు పన్నులు విధించకుండా ప్రజలను కాపాడే దిశగా చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, కూటమి ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆమె అభినందనలు తెలియజేశారు. ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని లూటీ చేసి, ప్రజలపై అనేక రకాల భారం మోపిన జగన్ మోహన్ రెడ్డి కి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత లేదని ఇప్పటికైనా అబద్ధపు ప్రచారాలు మానుకుని బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించాలని తంగిరాల సౌమ్య హితవు పలికారు.

పొలములో వ్యర్థాలకు నిప్పు పక్కన ఉన్న జామాయిల్ తోట దగ్ధం

యడ్లపాడు మే 19 మనసులో మాట.. పొలంలో వ్యర్థాలను తగలబెట్టేందుకు పెట్టిన నిప్పు..పక్కనే ఉన్న జామాయిల్ తోటకు అంటుకుంది. మండలంలోని మైదవోలు గ్రామ పరిధిలో సోమవారం మధ్యాహ్నం ఈ ఘటన చోటు చేసుకుంది. బాధిత రైతు మానుకొండ రామారావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మైదవోలు గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 374, 362, 363 పరిధిలో 4.5 ఎకరాల జామాయిల్ తోట ఉంది. సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటిగంట సమయంలో.. పక్క పొలానికి చెందిన ఓ రైతు తన చేలో పీకేసిన వ్యర్థాలు, పిచ్చికంపకు నిప్పు పెట్టాడు. అయితే వేసవి ఎండ తీవ్రత, ఈదురుగాలి తోడవడంతో ఆ మంటలు కాస్తా క్షణాల్లోనే పక్కనే ఉన్న రామారావు జామాయిల్ తోటకు అంటుకున్నాయి. కేవలం రెండు గంటల వ్యవధిలోనే తోటలోని సాళ్ల మధ్య మొక్కల కుదుళ్ల వరకు మంటలు తీవ్రంగా చెలరేగి తోటంతా విస్తరించాయి. తోటలో జామాయిల్ సాగు తొలివిడత కటింగ్ పూర్తయి 20 నెలలు గడిచింది. మరో ఏడాదిలో రెండో కటింగ్‌కు మొక్కలు సిద్ధం కానున్నాయి. మొదటి విడతలో 50 టన్నుల దిగుబడి రాగా, ఈ సారి కనీసం 40 టన్నులు వస్తుందని ఆశించాం. ఊహించని విధంగా ఇంతలోనే ఈ ప్రమాదం జరిగి, మొక్కల కుదుళ్లలోనే నిప్పు రాజుకోవడంతో అవి ఇక బతికే అవకాశం లేదు. చిన్న గాలి వీచినా చెట్లు నేలకూలిపోతాయని ఫలితంగా ప్రస్తుత మార్కెట్ ప్రకారం రూ.10 లక్షల నష్టం వాటిల్లనున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, తనకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం సాయంత్రం రామారావు యడ్లపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ప్రధాన రోడ్లకు మహర్దశ

గుంటూరు మే 19 (మనసులో మాట).. నగరంలోని ప్రధాన రహదారులను ఆధునికమైన మౌలిక వసతులతో అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ సిఎం.సాయికాంత్ వర్మ తెలిపారు. మంగళవారం నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తో కలిసి నగరంలోని కాకాని రోడ్, విఐపి రోడ్, ఆర్టీసి బస్టాండ్ వద్ద గల ఎన్టీఆర్ సర్కిల్ నుండి కంకర గుంట ఆర్ఓబీ వరకు, విద్యా నగర్ రోడ్ లను పరిశీలించి, అభివృద్ధి పనులపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కలెక్టర్ తొలుత రోడ్ల అభివృద్ధికి, ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ (ఏపియుఐఎయంయల్) ప్రతినిధులు సిద్ధం చేసిన ప్రతిపాదనలను పరిశీలించి మాట్లాడుతూ, నగరంలోని ప్రధాన రహదారులను అంతర్జాతీయ ప్రమాణాలతో పచ్చని ల్యాండ్ స్కేపింగ్, వాహనాల పార్కింగ్, వెండింగ్ జోన్స్, ఆకర్షణీయమైన పెయింటింగ్స్ తో డివైడర్స్, సైన్ బోర్డ్స్, బస్టాప్స్, సోలార్ బ్లింకర్స్, వివిధ ఆకృతులతో స్ట్రీట్ లైట్లు వంటి అంశాలతో సమగ్రమైన డిపిఆర్ సిద్ధం చేయాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే ఏపియుఐఎయంయల్ ప్రతినిధులతో కలిసి నగరంలో అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించిన రోడ్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించామన్నారు. ప్రస్తుతం ప్రత్యేక అధికారి సూచించిన అంశాలతో డిపిఆర్ త్వరగా చేయాలని ఏపియుఐఎయంయల్ వారిని ఆదేశించారు. పర్యటనలో జిఎంసి సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఏపియుఐఎయంయల్ ప్రతినిధులు శ్రీ కమల్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ ని కలిసిన యరపతినేని

గురజాల, మే 19 (మనసులో మాట): మంగళవారం ఉండవల్లి లోని మంత్రి నారా లోకేష్ ని ఆయన నివాసం లో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్ కు యరపతినేని శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. అనంతరం గురజాల నియోజకవర్గంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్‌లో ఉన్న పలు పనులు మరియు తాజా రాజకీయ పరిణామాలపై ఇరువురు చర్చించుకున్నారు.

ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు



కందుకూరు మే 19 (మనసులో మాట).. మత్స్యకారుల సేవలో పథకం అమలులో భాగంగా... లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసేందుకు, లిగౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ఉదయం కావలి నియోజకవర్గం తుమ్మలపెంట గ్రామానికి విచ్చేశారు. మంత్రులు, సహచర శాసనసభ్యులతో కలిసి... లికందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు లి ముఖ్యమంత్రి కి స్వాగతం పలికారు.

కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మంత్రి రామ్మోహన్ నాయుడు భేటీ

ఏపీ ఆక్వా, టెక్స్‌టైల్, పొగాకు రంగాల సమస్యలపై సుదీర్ఘ చర్చ!

నరసరావుపేట మే 19 (మనసులో మాట): ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, ఎగుమతి,పారిశ్రామిక రంగాలకు సంబంధించిన పలు కీలక సమస్యలపై చర్చించేందుకు గాను ఎంపీ శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మంగళవారం ఢిల్లీలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో సుదీర్ఘంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైన టెక్స్‌టైల్, ఆక్వా,పొగాకు రంగాలు ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితులు, సవాళ్లపై వారు కేంద్ర మంత్రితో ప్రత్యేకంగా చర్చించారు. దేశీయ మార్కెట్‌లో నాణ్యమైన పత్తి లభ్యతపై ఎదురవుతున్న సవాల్‌ను వారు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.దేశీయ అవసరాలకు పత్తి కొరత లేకుండా చూసేందుకు మరియు ధరల స్థిరత్వం కోసం పత్తిపై ఉన్న 11 శాతం దిగుమతి సుంకాన్ని తాత్కాలికంగా ఉపసంహరించుకోవాలని కోరారు. అలాగే 2026 అక్టోబర్ 31 వరకు పత్తి ఎగుమతులపై తాత్కాలిక నియంత్రణలు విధించాలని, సీసీఐ నిల్వలను మధ్యవర్తులకు కాకుండా నేరుగా ఉత్పత్తిదారులకే సరఫరా అయ్యేలా చూడాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు అమెరికా ప్రభుత్వం ఇటీవల విధించిన కొత్త టారిఫ్ వల్ల ఏపీ ఆక్వా రంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూడా ఈ సమావేశంలో ప్రస్తావించారు. దీనివల్ల కోస్తాంధ్రాలోని ఎగుమతిదారులు, ఆక్వా రైతులు, హ్యాచరీలు మరియు ప్రాసెసింగ్ యూనిట్లపై ఆధారపడిన లక్షలాది మంది జీవనోపాధికి ఎదురవుతున్న సవాళ్లను పీయూష్ గోయల్ దృష్టికి తీసుకెళ్తూ, భారతీయ సీఫుడ్ ఎగుమతులను కాపాడేందుకు కేంద్రం తగిన మద్దతు ఇవ్వాలని, కొత్త మార్కెట్ అవకాశాలు కల్పించాలని కోరారు. దాంతో పాటు, సిగరెట్లపై సవరించిన కొత్త పన్నుల విధానం వల్ల ఏపీ పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ.. రైతులకు సరైన ఆదాయం లభించేలా, కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా ఆచరణాత్మక విధానాన్ని అవలంబించాలని కోరారు.ఈ సందర్భంగా ఎంపీ శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ దేశీయ టెక్స్‌టైల్, సీఫుడ్, పొగాకు ఎగుమతులలో ఆంధ్రప్రదేశ్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోందని గుర్తుచేశారు.రాష్ట్రంలోని ఎగుమతులను, చిన్న మధ్య తరహా పరిశ్రమలను, రైతులను, కార్మికులను కాపాడుకోవడానికి కేంద్ర ప్రభుత్వం నుండి సరైన సమయంలో పాలసీ పరమైన మద్దతు లభించడం ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమస్యలపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సానుకూలంగా స్పందించారని నేతలు తెలిపారు.

జూన్ మాసంలో పార్లమెంట్ లో... మళ్ళీ పునర్విభజన చట్టం..?!

మనసులో మాట
బ్యూరో ఛీఫ్, అమరావతి

జూన్ నెలలో మళ్ళీ నియోజకవర్గాల పుర్విభజన బిల్లు ప్రవేశ పెట్టాలని కేంద్రం యోచిస్తున్న నేపథ్యంలో మళ్ళీ రాజకీయ నేతల్లో ఆశలు రేకెత్తాయి. ఈవిషయం ఇప్పటికే చంద్రబాబుతో చర్చించిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఈ అంశాన్ని మీరే లీడ్ తీసుకుని అన్నీ పార్టీలు ఒప్పుకునేలా చూడాలని చెప్పినట్లు సమాచారం అందుతోంది. దక్షిణ భారత దేశంలోని అన్నీ రాష్ట్రాలు నియోజవర్గాల పెంపు విషయంలో సానుకూలంగా ఉన్నాయి. దీంతో చంద్రబాబు కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడి ఒప్పించే యోజన చేయనున్నట్లు సమాచారం అందుతుంది . ఇది ఇలావుండగా, రాష్ట్రంలోని టిడిపి కోటలపై దృష్టి సారించాలని పార్టీ నేతలకు సూచించినట్లు తెలుస్తోంది. ఒక వైపు వైసిపికి తావు లేకుండా చేయడంతోపాటుగా టిడిపిని బలోపేతం చేసే నియోజవకవర్గాల పునర్విభనతో రాష్ట్ర భౌగోళిక స్వరూపమే మారిపోనుంది. ఎన్నికల సమయం ఇంకా మూడేళ్లు ఉన్నప్పటికీ కేంద్రం ప్రకటించిన పునర్వివిభజన ప్రక్రియతో అన్నీ పార్టీలలో భయం నెలకొంది. పైకి గంభీరంగా కనిపిస్తున్నా లోపల మాత్రం బెరుకు కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో పునర్వివిభన కారణంగా ఎవరి నష్టమో.. ఎవరికి లాభమో తెలయదు కాని అన్నీ పార్టీలు వ్యూహాత్మకంగానే అడుగులు వేస్తున్నాయి. అధికార పార్టీ నియోజకవర్గాల పెంపుకు సంబంధించి తమ చేతిలో ఉన్నప్పటికీ 2029 నాటికి రాజకీయ పరిస్థితులు ఏ విధంగా మారనున్నాయోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇందులో భాగంగా తనకు అనుకూటమైన నియోజకవర్గాలను గుర్తించి ఆ తరువాత ప్రత్యర్థి పార్టీల నియోజకవర్గాలను గుర్తించాలని ఎమ్మెల్యేలకు మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్లుగా సమాచారం అందుతోంది. ఒక వైపు రాజధాని అంశం తెలమీదకు తీసుకువచ్చి ఇది మాఘనతేన్న భావనను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని టిడిపి భావిస్తోంది. 2024 ఎన్నికల్లో సైతం ఇదే ఫార్ములాను ఉపయోగించిన టిడిపి మళ్ళీ 2029లో కూడా ఇదే స్టాటజీని అమలు పరిచే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. రాష్ట్రంలో రాజధాని అనేది లేకుండా చేయాలని మూడు ముక్కలాటలు ఆడిన జగన్మోహనరెడ్డి మళ్ళీ అదే పాట పాడుతున్నారని పార్లమెంట్ నుంచే టిడిపి మొదలు పెట్టింది. ఒక వైపు ప్లామెంట్‌లో అమరావతి బిల్లు పై చర్చ జరుగతోన్న తరుణంలోనే వైసిపి అధినేత జగన్ మళ్ళీ మచిలీపట్నం విజయవాడ,గుంటూరును కలిపి మావిగన్ పేరుతో రాజధాని ఏర్పాటు చేయాలని ప్రెస్ మీట్ పెట్టారు. దీనిని మరో అస్త్రంగా టిడిపి తీసుకుంది.ఇదిఇలా కోనసాగిస్తూనే టిడిపికి పట్టున్న గ్రామాలపై అధ్యయనం చేయాలని పార్టీ భావిస్తోంది. ప్రతి నియోజకవర్గానికి మూడు నుంచి నాలుగు మండలాలు ఉంటాయి. వాటిలో టిడిపికి ఎక్కఉవగా బలం మున్న గ్రామాలు, మండలాలను పరిశీలించి గుర్తించాలని కేడర్‌కు చెప్పినట్లు తెలుస్తోంది.

సుధీర్ఘ కాలం టిడిపి వెంట నడిచిన గ్రామాల గుర్తింపు: ఏ ఎన్నికలు వచ్చినా తిరుగులేని మెజారిటీని తీసుకొచ్చిన గ్రామాలపై ప్రధాన దృష్టి సాధించాలని టిడిపి అధినేత చంద్రబాబు ఇప్పటికే మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్లుగా తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 2014, 2024లో జరిగిన ఎన్నికలను పరిగణలోకి తీసుకుని ఏఏ గ్రామాలు అత్యధిక మెజార్టీని తీసుకొచ్చాయి. అక్కడ ఏమి చేస్తే మరింత మెజారిటీ తీసుకురావచ్చు అన్న కోణంలో అధ్యయనం చేయాలని సూచించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర, కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాలపైనే దృష్టి ఉంచాలని పేర్కొన్నట్లు గా సమాచారం. రాయలసీమలో ఇప్పటికే పూర్తి స్థాయి మెజారిటీని సాధించే దిశగా అడుగులు టిడిపి అడుగులు వేస్తోంది

కొత్త ఏర్పడే నియోజకవర్గాలపై ఫోకస్

రాష్ట్రంలో సుమారు 87 అసెంబ్లీ , 13 పార్లమెంట్ నియోజవక వర్గాలు రానున్న నేపథ్యంలో వాటిపైనే యువత దృష్టి పెట్టాలని కూడా హిద్బోధ చేస్తున్నారు. ప్రస్తుతం ఓటర్లు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలు రెండుగా మారే అవకాశం ఉంది. దీంతో ప్రస్తుతం కొత్తగా ఏర్పడే నియోజకవర్గం ఏ మండలాతో కలి వస్తుందో కొంత తెలిసినా.. పూర్తి స్థాయిలో మాత్రం తెయడం లేదు. దీంతో నియోజకవర్గంను నిర్లక్ష్యం చేస్తున్నారన్న ఫిర్యాదులు కూడా అధిష్టానంకు అందుతున్నట్లు తెలుస్తోంది. తాము ఏ నియోజక వర్గంలో పోటీ చేయాలని భావిస్తున్నారో వారు అదే నియోజకవర్గంలో ర్యక్రమాలు చేస్తున్నారు. కొత్తగా ఏర్పడే నియోజకవర్గంలోని మండలాలను నిర్లక్ష్యం చేస్తున్నారు.

రానున్న వాన కాలానికి నాటేందుకుసిద్ధమవుతున్న మొక్కలు

నందిగామ మే 19 మనసులో మాట.. కార్తీకవనం లోకి రకరకాల మొక్కలు నందిగామ కార్తీక వన నర్సరీలో దిగుమతి అయినవి ఈ సందర్భంగా అక్కడ మా విలేఖరి వారి మనసులో మాటను ఇలా పంచు కున్నారు గత ప్రభుత్వం నర్సరీ లను పట్టించు కో లేదని నందిగామ అభివృద్ధి పేరిట ఒక సైజు వచ్చిన మొక్కలను నరకడం వలన ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగి నిలువ నీడ లేకుండా పోయిన సందర్భం. 2019 వరకు నందిగామ ప్రధాన రహదారులతో పాటుగా బైపాస్ రోడ్డు గాంధీ సెంటర్ నుండి రామన్నపేట రోడ్డు వరకు పది సంవత్సరాల వచ్చినటువంటి గానుగ వివిధ జాతుల చెట్లు రోడ్డుకి ఇరువైపులా 2023 వరకు ఉండేవి. నందిగామ అభివృద్ధి పేరిటనరకటం వలన శ్రీకరం ఫంక్షన్ హాల్ వద్ద నుండి గాంధీ సెంటర్, భారతటాకీస్, సెంటర్ కోర్టు రోడ్లు నిట్ట నిలువ నీడ లేకుండా పోయింది గతంలో చుట్టుపక్క గ్రామాల నుండి వచ్చిన వారు ఆ చెట్ల కింద నిలబడి సేదతీరే వారు ఇటీవల కాలంలో ప్రభుత్వం పరిసరాలు పరిశుభ్రత పచ్చదనంపై దృష్టి కేంద్రీకరించడం వలన మరల ఈ కార్తికవనానికి పూర్వపు వైభవం ఏర్పడిందని పచ్చని మొక్కలతో ఇందులో పనిచేసే కూలీలతో కళకళలాడుతున్న దృశ్యాన్ని ఆహ్లాదపరిచింది.

ఏమ్మా.. ఎలా ఉన్నారు.. పనులు ఎలా ఉన్నాయి...

ఎమ్మెల్యే ఇంటూరి ఆకస్మిక తనిఖీ..

కందుకూరు మే 19 (మనసులో మాట).. ఏమ్మా ! ఎలా ఉన్నారు. పనులు ఎట్లా ఉన్నాయి. రోజుకు కూలీ ఎంత వస్తోంది.... అంటూ సడన్ గా ఎమ్మెల్యే ప్రత్యక్షమై వివరాలు అడుగుతుండడంతో, అక్కడి వారంతా ఆశ్చర్యపోయారు. గుడ్లూరు మండలం పోట్లూరు – తెట్టు గ్రామాల మధ్య ఈరోజు ఉదయం జరిగిందీ సంఘటన. అటుగా వెళుతున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు .. ఉపాధి హామీ పథకం ద్వారా, కాలువలో పూడిక తీస్తున్న కూలీలతో కొద్దిసేపు ముచ్చటించారు. వ్యవసాయ పనులు లేని సమయంలో, తమకు ఉపాధిహామీ పథకం ఎంతో ఉపయోగంగా ఉందని మహిళలు ఎమ్మెల్యే తో అన్నారు. ప్రజలకు మేలు జరిగే పనులు చేపట్టాలని, ఎండల తీవ్రత దృష్ట్యా, కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఉపాధి హామీ పథకం సిబ్బందికి సూచించారు.

అచ్చంపేటలో విషాదం

ఇద్దరి మృతి

అచ్చంపేట, మే 19, మనసులో మాట: పల్నాడు జిల్లా అచ్చంపేటలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది. ముసుకు వీరయ్య (57) మరియు ఎస్సీ కాలనీకి చెందిన బుజ్జి అలియాస్ సునీత (48) మృతి చెందిన విషయం తెలిసి పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ యాక్టివిస్టు సందెపోగు పున్నారావు, తాలూరు భిక్షం, వరికుట మోష తదితరులు మృతుల పార్థివ దేహాలను సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబాలకు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, పార్టీ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

అధికారుల నిర్లక్ష్యానికి ఒకరు బలి

- హెచ్చరిక బోర్డులు లేని మున్సిపల్ కుంటలోకి దూసుకెళ్లిన బైక్
- పసుమర్తి గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ అక్కడికక్కడే మృతి
- మరొకరికి తీవ్ర గాయాలు.. ఆసుపత్రికి తరలింపు
- గుంటలు తీసి 15 రోజులైనా పట్టించుకోని వైనం.. స్థానికుల తీవ్ర ఆగ్రహం

చిలకలూరిపేటమే 19 మనసులో మాట .. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల బాధ్యతారాహిత్యం ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. రోడ్డుపై ఎలాంటి హెచ్చరికలు, బ్యారికేడ్లు లేకుండా వదిలేసిన ఓ భారీ కుంటలో బైక్ దూసుకెళ్లిన ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదం చిలకలూరిపేట పట్టణంలోని చీరాల రోడ్‌లో అర్ధరాత్రి చోటుచేసుకుంది.

అర్ధరాత్రి వేళ ఘోర దుర్ఘటన

స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పసుమర్తి గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ (40), హమీద్ (42) పట్టణంలో ముఠా పని ముగించుకుని అర్ధరాత్రి వేళ బైక్‌పై తిరిగి తమ గ్రామానికి బయలుదేరారు. చీరాల రోడ్‌లో మున్సిపల్ సిబ్బంది పైపులైన్ పనుల కోసం రోడ్డు మధ్యలో ఒక భారీ కుంటను తవ్వారు. అయితే, అక్కడ ఎలాంటి హెచ్చరిక బోర్డులు, బ్యారికేడ్లు లేదా రాత్రి వేళల్లో కనిపించే కనీస లైట్లను కూడా ఏర్పాటు చేయలేదు. చీకట్లో రోడ్డుపై ఉన్న కుంట కనిపించకపోవడంతో వీరి బైక్ నేరుగా అందులోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాద తీవ్రతకు ఇద్దరూ బైక్ పైనుంచి రోడ్డుపై బలంగా పడిపోయారు. తలకు తీవ్ర గాయమవ్వడంతో షేక్ మహమ్మద్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, హమీద్ తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడాడు. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన హమీద్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకున్నారు.

కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం సుమారు 15 రోజులైనా పూడ్చని వైనం!

పట్టణంలో జరుగుతున్న పైపులైన్ పనుల్లో మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ల తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుంటలు తీసి 15 రోజులవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని మండిపడుతున్నారు.

రోడ్డు తవ్వితే కనీస భద్రతా చర్యలు తీసుకోవాలి కదా..? అక్కడ ఒక సూచిక బోర్డైనా పెట్టి ఉంటే మా వ్యక్తి ప్రాణం పోయేదా..?" అంటూ మృతుడి బంధువులు, గ్రామస్తులు కన్నీరుమున్నీరయ్యారు.

కాంట్రాక్టర్లు తమ ఇష్టం వచ్చినట్లు రోడ్లు తవ్వేసి, పనులు ముగిసినా ఎప్పుడో గానీ గుంటలు పూడ్చడం లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలోనూ పట్టణంలో ఇలాంటి గుంటల వల్లే పలువురు బైకిస్టులు, పాఠశాల విద్యార్థులు ప్రమాదాల బారిన పడ్డారని గుర్తు చేస్తున్నారు.

పసుమర్తిలో శోకసంద్రం

ఈ విషాద ఘటనతో పసుమర్తి గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న మహమ్మద్ అకాల మరణం చెందడంతో భార్యాపిల్లలు, బంధువుల రోదనలు హృదయ విదారకంగా మారాయి. "అధికారుల నిర్లక్ష్యం వల్ల కుటుంబం రోడ్డున పడింది.. కోల్పోయిన ప్రాణాన్ని మున్సిపల్ అధికారులు గానీ, కాంట్రాక్టర్ గానీ తిరిగి ఇవ్వగలరా? బాధితులను ఎవరు ఆదుకుంటారు?" అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పట్టణంలో ప్రజల భద్రతకు సరైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

వన్ టౌన్ సి.ఐ.గా రాంబాబు

తెనాలి మే 19 (మనసులో మాట).. తెనాలి వన్ టౌన్ సిఐ గా సి.హెచ్. రాంబాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. 2009 బ్యాచ్ కి చెందిన రాంబాబు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు పిఎస్ లలో ఎస్ఐ, సీఐగా పనిచేశారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, ఇంటెలిజెన్స్ విభాగాల్లోనూ పనిచేశారు. తెనాలిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన సి.ఐ. మల్లికార్జునరావు గుంటూరు ఎస్.బి కి బదిలీ అయ్యారు.

ప్రత్తిపాటి శరత్ ఆధ్వర్యంలో 43వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

– ప్రజల ఆరోగ్య రక్షణే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు : తేళ్ల సుబ్బారావు

చిలకలూరిపేట, మే 19 మనసులో మాట.. మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పుట్టినరోజు ను పురస్కరించుకొని ఈ నెల 29వ తేదీన ప్రత్తిపాటి శరత్ ఆధ్వర్యంలో పేటలో 43వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు కాకతీయ అన్నదాన సత్ర సంఘం (శ్రీశైలం) గౌరవ అధ్యక్షులు, చిలకలూరిపేట విద్యా సంఘం చైర్మన్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు తెలిపారు. ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ మెగా వైద్య శిబిరాన్ని విస్తృత స్థాయిలో ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు ప్రధానంగా కంటి శుక్లాల ఆపరేషన్లకు మాత్రమే పరిమితమైన సేవలను ఈసారి మరింత విస్తృత పరిధిలో అందించనున్నట్లు తేళ్ల సుబ్బారావు పేర్కొన్నారు. రెటీనా సంబంధిత వ్యాధులు, రెటీనా డిటాచ్మెంట్, చూపు కోల్పోయే ప్రమాదం ఉన్న క్లిష్ట

కంటి సమస్యలకు నిపుణులైన వైద్యులచే పరీక్షలు, చికిత్సలు, అవసరమైతే శస్త్రచికిత్సలు సైతం పూర్తిగా ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. సాధారణంగా లక్షల రూపాయల వ్యయం అయ్యే అత్యాధునిక కంటి వైద్య సేవలను పేద, మధ్యతరగతి ప్రజలకు పూర్తిగా ఉచితంగా అందించడం ఈ శిబిరం ప్రత్యేకత అని పేర్కొన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ఈ అరుదైన అవకాశాన్ని వినియోగించుకొని కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. ప్రత్తిపాటి పుల్లారావు ప్రజాప్రతినిధిగా నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారని, రహదారులు, మౌలిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజల మన్ననలు పొందారని తేళ్ల సుబ్బారావు కొనియాడారు. ప్రజాసేవను ధ్యేయంగా తీసుకొని ప్రత్తిపాటి శరత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువవుతూ సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు తేళ్ల సుబ్బారావు ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



భగ్గుమంటున్న వేసవి..

వడదెబ్బపై అప్రమత్తం

పెదకూరపాడు మే 19, మనసులో మాట.. ఎండలు మండుతున్న వేళ భూమి నిప్పుల కుండలా మారుతోంది. ఉదయం నుంచే సూర్యుడు తన ప్రతాపం చూపిస్తుంటే, మధ్యాహ్నం వేళ రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. నీటి చుక్కే అమృతంలా అనిపిస్తోంది. చెట్టు నీడే ప్రాణాధారంగా మారుతోంది. చల్లని గాలి కోసం ప్రతి మనసూ ఎదురుచూస్తోంది. ఈ ఎండల తీవ్రతలో చిన్న పిల్లలు, వృద్ధులు మరింత జాగ్రత్తగా ఉండాలి. తగినంత నీరు తాగుతూ, అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ప్రకృతిని కాపాడితేనే ప్రకృతి మనల్ని కాపాడుతుంది. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి, పచ్చదనాన్ని పెంచితేనే రానున్న తరాలకు చల్లని భవిష్యత్తు అందుతుంది.

"ఎండ వేడి ఎంత పెరిగినా మన హృదయంలో మానవత్వం చల్లదనంగా ఉండాలి." ఎండలకి వడదెబ్బ తగిలినా వారు తీసుకోవలసిన జాగ్రత్తలు :

వడదెబ్బ చాలా ప్రమాదకరమైన పరిస్థితి.

ఎండల్లో ఎక్కువసేపు ఉండటం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి ఈ సమస్య వస్తుంది. ముఖ్యంగా వేసవిలో కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి.

వడదెబ్బ నుంచి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- మధ్యాహ్నం 11 గంటల నుంచి 4 గంటల వరకు అవసరం లేకుండా బయట తిరగకండి.
- బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ లేదా తలపై గుడ్డ ఉపయోగించండి.
- రోజుకు ఎక్కువగా నీరు తాగాలి. దాహం లేకపోయినా తరచూ నీరు తీసుకోవాలి.
- మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం, ఓఆర్ఎస్ వంటి ద్రవాలు తీసుకోవడం మంచిది.
- పలుచని, లైట్ కలర్ పత్తి దుస్తులు ధరించాలి.
- ఎండలో పని చేసే వారు మధ్య మధ్యలో నీడలో విశ్రాంతి తీసుకోవాలి.
- చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి.
- కార్లలో పిల్లలను ఒంటరిగా వదిలేయకండి.
- మసాలా, వేడి ఆహారాలకంటే పండ్లు, తేలికపాటి ఆహారం తీసుకోవాలి.
- తల తిరగడం, అధిక చెమటలు, బలహీనత, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే చల్లని ప్రదేశానికి వెళ్లి వైద్యుడిని సంప్రదించాలి.

వడదెబ్బ లక్షణాలు:

- అధిక జ్వరం
- తల నొప్పి
- తల తిరగడం
- వాంతులు
- శరీరం బలహీనంగా అనిపించడం
- స్పృహ కోల్పోవడం

ప్రథమ చికిత్స:

- బాధితుడిని వెంటనే చల్లని లిప్రదేశానికి తీసుకెళ్లాలి.
- చల్లని నీరు తాగించాలి.
- తడి గుడ్డతో శరీరాన్ని తుడవాలి.
- పరిస్థితి తీవ్రంగా ఉంటే వెంటనే ఆసుపత్రికి తరలించాలి

జన గణనను తనిఖీ చేసిన కలెక్టర్

గుంటూరు, మే 19 (మనసులో మాట). జనాభా గణనలో ప్రజలు భాగస్వామ్యం కావాలని జిల్లా ప్రిన్సిపాల్ సెన్సస్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ పిలుపునిచ్చారు. గుంటూరు మండలం బుడంపాడులో జన గణనను జిల్లా కలెక్టర్ మంగళ వారం తనిఖీ చేశారు. క్షేత్ర స్థాయిలో చేపడుతున్న ప్రక్రియ, వేగవంతం చేయుటకు అవకాశాలు పరిశీలించారు. ఇళ్ళ వద్ద ఆయా యజమానులతో స్వయంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు మే 1వ తేదీన తమకు కేటాయించిన ఇళ్లను తమ ఎన్యూమరేషన్ కి సంబంధించి హద్దులు సరి చూసుకుని మే 30వ తేదీ వరకు ప్రతి ఇంటిని సందర్శించి, మ్యాప్ ఆధారంగా సరిహద్దులను గుర్తించి వారి మొబైల్ యాప్‌లో వివరాలను నమోదు చేస్తారని చెప్పారు. ప్రజలు ఇచ్చే వ్యక్తిగత సమాచారం చాలా సురక్షితంగా ఉంటుందన్నారు. సరైన సమాచారం ఇవ్వడం వల్ల భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన తదితర ప్రణాళికలు రూపొందించడానికి వీలవుతుందన్నారు. జనాభా గణనలో వివరాలు ఇవ్వడం వల్ల ప్రభుత్వ పథకాలు, ప్రయోజనాలు కోల్పోవడం జరగదని, ప్రజలందరూ ధైర్యంగా, ఖచ్చితమైన సమాచారాన్ని ఎన్యుమరేటర్లకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, తహసీల్దార్ సుభాని, తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేయడమే లక్ష్యం

- వైయస్ జగన్మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో సీఎం గా చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ ఒకృషి చేయాలి

- విభేదాలు వదిలి అందరూ కలిసికట్టుగా పనిచేసుకోవాలి

రేపల్లె మే 19 మనసులోమాట.. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకోవడమే మనకు ముందున్న కర్తవ్యం అని దానికోసం ప్రతి ఒక్కరు విభేదాలు మరచి కలిసికట్టుగా పనిచేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సీనియర్ నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులు మోపిదేవి శ్రీనివాసరావు అన్నారు మంగళవారం వారి అనుచరులతో మాట్లాడుతూ రేపల్లె నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేయటమే లక్ష్యంగా మనందరం సైనికుల్లా పని చేద్దామని తెలియజేశారు మనందరిలో వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎవరికి ఎమ్మెల్యే సీటు ఇచ్చిన మనందరం కలిసి అతన్ని గెలిపించి జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇవ్వడం చేయాలన్నారు ఎన్నికల నాటికి ఎన్నో మార్పులు చేర్పులు వచ్చే అవకాశం ఉందని ఎవరికి సీటు వస్తుందో ఎవరికి రాదు ఎవరు చెప్పలేరన్నారు ఎవరికి సీటు ఇచ్చిన మనందరం సీటు వచ్చిన వారిని గెలిపించుకునేందుకు కృషి చేయాలన్నారు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేసేవారని వారి బాటలో మనందరం కలిసి పని చేద్దామని మనసులలో ఎటువంటి ఆలోచనలను పెట్టుకోకుండా కలిసికట్టుగా అన్ని కులాల వర్గాల మతాలను కలుపుకొని విజయం వైపు దూసుకుపోయేందుకు పని చేయాలని సూచించారు నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేయటమే లక్ష్యంగా అందరూ తారతమ్యాలు లేకుండా పనిచేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ బలరాం బేతపూడి కోటేశ్వరరావు కంచర్ల సజ్జనరావు చదలవాడ శ్రీనివాసరావు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయ యోచనను విరమించండి

- పౌర సంస్థల వినతి

గుంటూరు మే 19 (మనసులో మాట). ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 4 వేల 618 ఎకరాలలో 7 వేల 472 కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టిన మెగా గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయ ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని పౌర సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఈనెల 19వ తేదీన మంగళవారం ఉదయం గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం ఎవరికోసం? అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రముఖ విద్యావేత్త, సామాజిక విశ్లేషకులు ప్రొఫెసర్ డి.ఎ.ఆర్. సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ అమరావతికి 35 కిలోమీటర్ల దూరంలో గన్నవరం విమానాశ్రయం ఉండగా,7 వేల 472 కోట్లతో 4 వేల 618 ఎకరాల విస్తీర్ణంలో మరొక అంతర్జాతీయ విమానాశ్రయం నిర్వహించవలసిన అవసరం లేదన్నారు. బెంగుళూరు సచివాలయం నుండి బెంగుళూరు ఎయిర్ పోర్ట్ కు 43 కిలోమీటర్లు, తెలంగాణ సచివాలయం నుండి శంషాబాద్ ఎయిర్ పోర్టు కు 30 కిలోమీటర్లు, మహారాష్ట్ర సచివాలయం నుండి బొంబాయి ఎయిర్ పోర్ట్ కు 25 కిలోమీటర్ల దూరం ఉందని సోదహరంగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో 3 అంతర్జాతీయ విమానాశ్రయాలు మరో 3 డొమిస్టిక్ విమానాశ్రయాలు ఉన్నాయని వాటిని బలోపేతం చేస్తే ఆంధ్రప్రదేశ్ ప్రజల అవసరాలు తీరుతాయన్నారు. పిపిపి విధానంలో ఎల్ & టి కంపెనీ హైదరాబాద్ లో మెట్రో రైల్ ప్రాజెక్టును తీసుకుని ఆ అనంతరం 13 వేల కోట్ల అప్పులు, 2 వేల కోట్ల ఈక్వటి మరియు 14 వందల 58 కోట్ల వయోబిలిటీ గ్యాప్ ఫండ్ ను తెలంగాణ ప్రభుత్వం నుండి రాబట్టుకుని పరారయిందన్నారు. కావున పిపిపి పద్ధతిలో అమరావతి మెగా గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని బడా పారిశ్రామిక వేత్తలకు అప్ప చెప్పినా ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తారు అని తెలిపారు. హైదరాబాద్ 1591లో నిర్మాణం కాగా 1930లో బేగంపేట విమానాశ్రయం వచ్చిందని అనంతరం హైదరాబాద్ నగరం మరింత వేగంగా అభివృద్ధి చెందడం వలన 2008లో శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నిర్మించారని తెలిపారు. చెన్నై పట్నం 1639లో నిర్మించారని 1954లో మాత్రమే మద్రాస్ ఎయిర్ పోర్ట్ నిర్మించారని, 2023లో నూతన ఎయిర్ పోర్ట్ ప్రారంభమైందన్నారు. కావున అమరావతికి 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న గన్నవరం ఎయిర్ పోర్ట్ ను అభివృద్ధి చేసి ఉపయోగించుకోవాలన్నారు. సభకు అధ్యక్షత వహించారు.

డివిజన్లఅశాస్త్రీయ పునర్విభజనకు కేంద్రమంత్రి పెమ్మసానే కారణం

గుంటూరు మే 19 (మనసులో మాట).. నగరపాలక సంస్థలో డివిజన్ ల పునర్విభజన అశాస్త్రీయంగా జరుగుతోందని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. గుంటూరు లోని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో గుంటూరు ఈస్ట్ ఇంచార్జ్ నూరి ఫాతిమా, ప్రత్తిపాడు ఇన్చార్జి బాలసాని కిరణ్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. నగరంలో వార్డుల విభజన చేస్తూ నగరపాలక సంస్థ ముసాయిదా విడుదల చేసింది అన్నారు. ఈ నేపథ్యంలో డివిజన్ల పునర్విభజనపై అన్ని డివిజన్ల ఇన్చార్జిలు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులుతో సుదీర్ఘంగా చర్చించినట్లు చెప్పారు. గుంటూరులో 57 డివిజన్ లను 76 డివిజన్ లుగా చేస్తూ నగరపాలక సంస్థ విడుదల చేసిన ముసాయిదా లో ఎక్కడా స్పష్టత లేదని చెప్పారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ డైరెక్షన్లో ఈ ప్రక్రియ చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సొంత పార్టీ ఎమ్మెల్యేలే వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ అంశంపై టీడీపీ నేతల్లో వర్గపోరు ఉందనే విషయం స్పష్టమవుతోందని చెప్పారు. ఈనెల 23న తమ పార్టీ కి ఉన్న అభ్యంతరాలను లిఖిత పూర్వకంగా కమీషనర్ కు అందజేస్తామని తెలిపారు. డివిజన్ల పునర్వ్యవస్థీకరణ పై అభ్యంతరాలు ఉంటే ప్రజలు ఈనెల 24 కమిషనర్ కు తెలియజేయలని కోరారు.

మహిళల జీవనోపాధికి తోపుబండ్లు పంపిణీ

గుంటూరు మే 19 (మనసులో మాట).. పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఉన్న పేదల సంక్షేమం కోసం తన వంతు సహాయాన్ని అందిస్తాన్ని, ఇందులో భాగంగా మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో 3 మహిళలకు వారి జీవనోపాధి కోసం తోపుబండ్లు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రత్యేక మహిళా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళల సమస్యలను నేరుగా తెలుసుకుని, వెంటనే పరిష్కార మార్గాలు చూపించే ఉద్దేశంతో ప్రతి మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లా డారు. గుంటూరు పశ్చిమలో మహిళలకు అండగా నిలవడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జీవనోపాధి కోసం టిఫిన్ బండ్లు, కూరగాయల బండ్లు, పూల వ్యాపారం చేసుకునేందుకు బండ్లు కావాలని గత రెండు వారాలుగా మహిళలు విజ్ఞప్తి చేశారని తెలిపారు. వారి అభ్యర్థనలను పరిశీలించి, అవసరమైన బండ్లను సిద్ధం చేసి ఈ వారం మహిళలకు అందజేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే రెవెన్యూ, పోలీస్ స్టేషన్ సమస్యలు, శానిటేషన్, రోడ్లు వంటి ప్రజా సమస్యలతో మహిళలు పెద్ద ఎత్తున తమ వద్దకు వస్తున్నారని, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటికే మహిళలు తీసుకొచ్చిన సమస్యల్లో సుమారు 80 శాతం వరకు పరిష్కారం చేసినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మిగిలిన సమస్యలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. మహిళా నాయకులు, పార్టీ క్యాడర్ సహకారంతో ప్రజలకు మరింత చేరువగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.

5 వ విడత మొబైల్ రికవరీ, పంపిణి కార్యక్రమంలో

రికవరి చెయ్యబడిన 166 మొబైల్ ఫోన్ లు అందజేత

- రికవరి చెయ్యబడిన మొబైల్ ఫోన్ ల విలువ 33 లక్ష 20 వేలు - బాధితులకు అందజేసిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్

బాపట్ల మే 19 (మనసులోమాట).. సరైన ఆధారాలు లేకుండా మొబైల్ షాప్ నిర్వాహకులు సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ల లాక్ ఓపెన్ చెయ్యరాదని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. 5వ విడత మొబైల్ రికవరీ పంపిణి కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక బృందం మరియు స్థానిక పోలీసులు సంయుక్తంగా రికవరీ చెయ్యబడిన 166 మొబైల్ ఫోన్ లను జిల్లా ఎస్పీ మంగళవారం పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాధితులకు స్వయంగా అందజేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి వ్యక్తి జీవితంలో మొబైల్ ఫోన్ అత్యంత కీలకమైన సాధనంగా మారిందన్నారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ సేవలు, విద్య, ఉద్యోగాలు, వ్యాపార కార్యకలాపాలు అన్నీ మొబైల్ ఫోన్ ద్వారానే జరుగుతున్నాయన్నారు. అలాంటి ఫోన్ పోగొట్టుకున్నప్పుడు ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతారని, అలాంటి ప్రతి బాధితుడికి అండగా నిలవాలనే లక్ష్యంతో జిల్లా పోలీస్ శాఖలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంలో నిష్ణాతులైన పోలీస్ అధికారులు, సిబ్బందితో సీఐ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రత్యేక బృందం మరియు స్థానిక పోలీసులు సంయుక్తంగా పనిచేస్తూ పోగొట్టుకున్న లేదా దొంగలించబడిన మొబైల్ ఫోన్లను సమర్థవంతంగా రికవరీ చేసి బాధితులకు అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 5 విడతలలో 1125 మొబైల్ ఫోన్ లు రికవరి చేసి బాధితులకు అందించడం జరిగిందన్నారు. వీటి మొత్తం విలువ సుమారు 2 కోట్ల 25 లక్షల రూపాయలు ఉంటుందన్నారు. మొబైల్ రికవరీ శాతం 30 గా ఉన్న బాపట్ల జిల్లాలో మొబైల్ రికవరీ పంపిణి కార్యక్రమం చేపట్టిన తర్వాత ప్రస్తుతం 70 శాతంకు చేరుకుందాన్నారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు కొనసాగిస్తున్నామన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న ప్రతి ఒక్క బాధితుడికి ఫోన్ తిరిగి అందించడమే లక్ష్యంగా బాపట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందన్నారు. 5వ విడత మొబైల్ రికవరీ పంపిణీ కార్యక్రమంలో భాగంగా 33 లక్ష 20 వేల

విలువ గల 166 మొబైల్ ఫోన్ లను రికవరీ చేయడం జరిగిందన్నారు. వాటిని ఈ కార్యక్రమం ద్వారా బాధితులకు అందించడం జరుగుతుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంలో నైపుణ్యం కలిగిన ప్రత్యేక బృందాలతో మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసి వేగంగా రికవరీ చేస్తున్నామని తెలిపారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల్లో ఉన్న ఫోన్లను కూడా సంబంధిత పోలీస్ శాఖలతో సమన్వయం చేసుకొని తిరిగి బాధితులకు అందజేస్తున్నామన్నారు.

మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నప్పుడు చేయవలసినవి:

- వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి
- పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ కంప్లైంట్ నమోదు చేయాలి
- నంబర్, బిల్ లేదా బాక్స్ వివరాలు భద్రంగా ఉంచుకోవాలి

ప్రజలకు, మొబైల్ షాపుల యజమానులకు సూచనలు:

- సరైన ఆధారాలు లేకుండా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొనరాదు
- లాక్ ఓపెన్ చేయరాదు
- ×వీజు× నంబర్‌ను జజు×= లేదా ఖ్వీ యాప్ ద్వారా తప్పనిసరిగా తనిఖీ చేయాలి
- అపరిచిత వ్యక్తుల వద్ద నుండి మొబైల్ ఫోన్లు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్త వహించాలి
- అనుమానాస్పద ఫోన్లపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

దొంగిలించిన మొబైల్ ఫోన్లను కొనుగోలు చేయడం లేదా విక్రయించడం చట్టరీత్యా నేరమని, దీనివల్ల క్రిమినల్ కేసులు నమోదయ్యే అవకాశం ఉందని ఎస్పీ హెచ్చరించారు.

పోగొట్టుకున్న లేదా దొంగలించబడిన మొబైల్ ఫోన్లను సమర్థవంతంగా రికవరీ చేసి బాధితులకు అందించడంలో సోషల్ మీడియా సీఐ వి.సూర్యనారాయణ ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం నిర్వహిస్తున్న విధులు అభినందనీయమన్నారు. రాబోయే రోజులలో కూడా మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించి 100% మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందించే విధంగా పనిచెయ్యాలని ఎస్పీ తెలిపారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ తిరిగి పొందడం కష్టం అనుకున్న తరుణంలో తమ మొబైల్ ఫోన్లు తిరిగి పొందిన బాధితులు జిల్లా పోలీస్ శాఖకు, జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపల్లె, బాపట్ల, చీరాల, సిసిఎస్ డీఎస్పీలు ఏ.శ్రీనివాసరావు, సిహెచ్.చంద్రమౌళి, శఎండి.మోయిన్, పి.జగదీష్ నాయక్, సోషల్ మీడియా ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ, అడ్మిన్ ఆర్.ఐ షేక్ మౌలుద్దీన్, ఐటీ కోర్ ఎస్సైలు నాగేశ్వరరావు, అనూష తదితరులు పాల్గొన్నారు.

అపోహలు వీడండి హెచ్‌పివి వాక్సిన్ వేయించండి

- డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వంకదార సుబ్బారావు

తెనాలి మే19(మనసులో మాట).. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం అందిస్తున్న హెచ్.పి.వి. టీకాను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి వంకదార సుబ్బారావు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ కొర్రా విజయలక్ష్మి,జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి అమర్తలూరు శ్రావణ్ బాబు ఆదేశాల ప్రకారం మంగళవారం స్థానిక గంగానమ్మపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో హెచ్ పి వి టీకా కార్యక్రమం పై సిబ్బందికి అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ 14 సంవత్సరాల వయసు గల బాలికలు తప్పనిసరిగా ఈ వాక్సిన్ వేయించుకొని గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నుండి రక్షణ పొందాలని కోరారు. ఈటీకా భారతదేశంలో మహిళల్లో వచ్చే రెండవ అతి సాధారణ

క్యాన్సర్ కు రక్షణ కల్పిస్తుంది అన్నారు. 14 సంవత్సరాలు పూర్తి అయిన బాలికలందరికి 0.5యం.యల్ ఎడమచేతి కండరానికి టీకా ఇస్తారని ఈ వ్యాక్సిన్ పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఆరోగ్య కేంద్రాలు అన్నిటిలోనూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. టీకా తీసుకున్న తర్వాత అరగంటసేపు వైద్యుల పర్యవేక్షణలో ఉంచుతామని, ఎలాంటి అపోహలు భయం అవసరం లేదని తెలియజేశారు . ఈ కార్యక్రమాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరి 28న వ్యాక్సిన్ పంపిణీకి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. టీకా తీసుకునే బాలికలు అల్పాహారం తీసుకున్న తర్వాత మాత్రమే తల్లిదండ్రులు టీకా కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది లబ్ధిదారుల తల్లిదండ్రులకు ఉన్న అపోహలను తొలగించాలని ముఖాముఖి అవగాహన కల్పించాలని హెచ్ పి వి టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేసి లక్ష్యాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ చందోలు విజేత, యుఎల్ బి పట్టణ సబ్ యూనిట్ ఆఫీసర్ అందె బాలచంద్రమౌళి, హెల్త్ విజిటర్ దాసరి విజయకుమారి, సచివాలయ ఆరోగ్య కార్యదర్శిలు జవ్వాజి లక్ష్మీ తులసి, ఆరే సౌజన్య, పిల్లి దీనా కుమారి,దేబోరా, వీరంకి అనిత, మాతంగి సుజాత, జలరుహాక్షి ,ఆశా కార్యకర్తలు ఝాన్సీ పాల్గొన్నారు.

విఆర్ఓ కుమార్ ను అభినందించిన జె సి.భావన వశిష్ట

బాపట్ల మే 19 మనసులో మాట: అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి షాట్‌పుట్ మరియు డిస్కస్ త్రో విభాగాల్లో 2 బంగారు పతకాలు సాధించడం గర్వాంగా ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట తెలిపారు. బాపట్ల జిల్లా, మార్టూరు మండలం లో వి.ఆర్.ఓ గా పని చేస్తున్న కుమార్ ఏప్రిల్ 17 నుండి 20 వరకు థాయిలాండ్‌లోని శ్రీరాచా స్టేడియం నందు వరల్డ్ మాస్టర్స్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ 2026లో బాగంగా ఛాంపియన్స్ పోటీలలోఎయిమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి షాట్‌పుట్ మరియు డిస్కస్ త్రో విభాగాల్లో రెండు బంగారు పతకాలు సాధించడం జిల్లాకు గర్వకారణమన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తే ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి బాపట్ల జిల్లా పేరు ప్రతిష్టలను దేశ విదేశాల్లో చాటిన కుమార్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని జాయింట్ కలెక్టర్ ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో డి ఎస్ డి ఓ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సిఐ. వై వీ వీ ఎల్ నాయుడుని మర్యాద పూర్వకంగా కలసిన బీజేపీ నాయకులు

నందిగామ మే 19 మనసులో మాట.. నందిగామ నియోజకవర్గం కంచికచర్ల మండలం రూరల్ సీఐ. గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ.వై వీ వీ ఎల్ నాయుడు ని శాలువా తో ఘనంగా సన్మానించిన యన్టీఆర్ జిల్ల బిజెపి.పార్టీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు దేవరకొండ రమాదేవి,వైస్ ప్రెసిడెంట్ వాడపల్లి కళ్యాణ్,వీరులపాడు మండల అధ్యక్షుడు పోలా జక్కన్నపాల్గొన్నారు.

కిశోర బాలికలకు అవగాహన సదస్సు

కిషోర్ బాలికలకు బాల్యవివాహాలపై అవగాహన

రేపల్లె మే 19 మనసులోమాట.. రేపల్లె మున్సిపాలిటీ పరిధిలోని బాపూజీ స్కూల్ నందు ఉన్న అంగన్వాడి కేంద్రం నందు కిశోరి బాలికల అవగాహన కార్యక్రమం నిర్వహించటం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమం సూపర్వైజర్ సిహెచ్ . హిమబిందు ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా బాలల పరిరక్షణ అధికారులు అయినటువంటి కృష్ణ , శ్రీప్రియ వచ్చినారు. వీరు బాలికలకు పోకసో యాక్ట్ , ఆర్ టీ ఇ , హక్కుల గురించి చాలా విపులంగా వివరించారు. బాల్యవివాహ చట్టంపై అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో కిశోరి బాలికలతో పాటు అంగన్వాడి కార్యకర్తలు భవాని, రమాదేవి, ప్రమీల, ఆయాలు మరియు ఆశా వర్కర్ బుజ్జి పాల్గొన్నారు.

మునిసిపల్ వార్డుల పెంపుతో ఆశావాహుల్లో ఆనందం

- మహిళలకు ఎస్సీ ఎస్టీ బీసీలకు వార్డుల పెంపు

చీరాల మే 19 (మనసులో మాట).. మున్సిపాలిటీలో వార్డుల విభజనతో 33 వార్డులు కాస్త 44 వార్డులుగా విభజించడం జరిగింది. అనగా 11 వార్డులు అదనంగా మున్సిపాలిటీలో పెరిగాయని చెప్పవచ్చు. వార్డుల పెరుగుదలతో మునిసిపాలిటీలో పోటీ చేయాలనుకున్న ఆశావాహులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా 50 శాతం రిజర్వేషన్ తో 22 మంది మహిళలు కౌన్సిల్లో అడుగుపెట్టడం ఖాయమనిపిస్తుంది. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల నుండి గతం కంటే రెట్టింపు సభ్యులు మునిసిపల్ కౌన్సిలర్లుగా ఎన్నికయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. వార్డుల విభజనకు సంబంధించి ఈనెల 24 వరకు అభ్యంతరాలు తెలియజేసేందుకు అధికారులు అవకాశం ఇచ్చారు. విభజనపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న తెలియజేయవలసిందిగా అధికారులు ఆ ప్రకటనలో కోరడం జరిగింది. మునిసిపాలిటీలో ఎవరికి ఎలాంటి అభ్యంతరాలు ఉన్న గడువులోగా తెలియజేయాలని కోరారు. వార్డుల విభజనతో ఈసారి గతంలో అవకాశం దక్కని కొత్త ముఖాలు మున్సిపల్ ఎన్నికలలో అవకాశం దక్కించుకోవాలని ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. మున్సిపాలిటీ కౌన్సిలర్లుగా పోటీ చేయాలనుకున్న ఆశావాహులకు వార్డుల విభజన ఓ అవకాశం కల్పించినట్లయిందని చెప్పవచ్చును. వార్డుల పెరుగుదలతో పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య కూడా గణనీయంగా పెరగనుంది. జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో అధికార తెలుగుదేశం, ప్రతిపక్ష వైసిపి, కాంగ్రెస్ పార్టీల నుండి అభ్యర్థులు పోటీ చేసే అవకాశం ఉంది. మూడు పార్టీలు స్థానిక ఎన్నికలలో తమ బలం నిరూపించుకునే అవకాశం కోసం ఎదురుచూస్తున్నాయి. ఈ క్రమంలో మూడు పార్టీలు మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థులను బరిలోకి దించే పనిలో ఉన్నాయి. గతంలో 33 వార్డులు ఉంటే 70 నుండి 80 మంది అభ్యర్థులు మాత్రమే పోటీలో ఉండేవారు. ప్రస్తుతం వార్డుల పెంపు కారణంగా మూడు పార్టీల నుండి 132 మంది అభ్యర్థులు పోటీలో ఉండే అవకాశం ఉంది. పార్టీలే కాకుండా స్వతంత్ర అభ్యర్థులు మరి కొంతమంది బరిలోకి దిగే అవకాశం లేకపోలేదు. ఈ లెక్కన చూస్తే ఈసారి మున్సిపల్ ఎన్నికలలో దాదాపు 150 మంది అభ్యర్థులకు పైనే పోటీలో నిల్చునే అవకాశం ఉన్నది. పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య పెరగడంతో ఖర్చులు కూడా గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే ఆశావాహులు ఆయా పార్టీల అభిమాన నాయకులతో మంతనాలు జరుపుతూ పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరడం జరుగుతుంది. ఇప్పటికే కొంతమంది ఆశావాహులు తమకు అనుకూలమైన వారితో మంతనాలు జరుపుతూ ఈసారి తమకు అవకాశం కల్పించాలని ప్రజలను కోరుచున్నారు. మొత్తం మీద వార్డుల విభజన మరియు స్థానిక సంస్థలకు సెప్టెంబర్ లో ఎన్నికలు ప్రకటనలతో మున్సిపాలిటీలో స్థానిక సందడి మొదలైందని చెప్పకనే చెప్పవచ్చు.

ఘనంగా కామ్రేడ్ పుత్తలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి

- కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య సేవలు చిరస్మరణీయం

రేపల్లె మే 19 మనసులోమాట.. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య సేవలు చిరస్మరణీయమని సిపిఎం నాయకులు సిహెచ్ మానిలాల్ అన్నారు మంగళవారం సీపీఎం అగ్రనేత,దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీనిర్మాత, కామ్రేడ్.పుచ్చలపల్లి. సుందరయ్యగారి 41వ వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ నేటితరం రాజకీయ నాయకులకు నిరాడంబరంలో సుందరయ్య ఆదర్శనేత అని రేపల్లె సీపీఎం కార్యాలయంలో నిర్వహించినా 41 వర్ధంతి సభలో ముందుగా సుందరయ్య చిత్రపటానికి సీపీఎం సీనియర్ నాయకులు జి.దానియేలు పూలమాల వేసినివాలర్పించారు.ఆనతరం సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూలి దక్షణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాతగా ఆంధ్రరాష్ట్ర శాసనసభ నేతగా,పార్లమెంట్ నేతగా ప్రజాసమస్యలపై స్పష్టమైన అవగాహనతో ఉండి రాజకీయాలలో ప్రజాప్రతినిదిగా సమస్యలుపై పూర్తి అవగాహన కలిగినా నేత,స్వాతంత్ర సమరయోధుడిగా పోరాటాలో ముందుండి నడిచారు,నేడు దేశ రాజకీయాల్లో నిస్వార్థంగా ప్రజా సంక్షేమమే ముఖ్యం అని పని చేసిన మహోన్నత వ్యక్తి,సంపన్న కుటుంబంలో పుట్టినప్పటికీ నిరాడంబరానికి మారు పేరుగా సైకిల్ మీదే ప్రయాణిస్తూ తన ఆస్తి మొత్తాన్ని ప్రజల కోసమే ఖర్చు చేశాడు,ప్రజలందరి సమానత్వం కోసం కుల సమస్యమీద,అంటరానితనంపై దళితులతో ఆరోజులో సంపక్తి బోజనాలు ఏర్పాటు చేయడం,నేడు సామ్రాజ్యవాద దేశాల ఒంటెద్దు పోకడలు వచ్చిన యుద్ధ పరిణామం వల్ల పొదుపు చర్యల్లో భాగంగా కొంతమంది రాజకీయ నాయకులు సైకిల్ తొక్కుతూ గొప్పలు ప్రచారం చేసుకుంటున్నారు కానీ ప్రజాప్రతినిధిగా నిరాడంబరంగా ఎలా జీవించారో,సైకిల్ మీద పార్లమెంటుకి వెళుతూ అవసరానికి మించి ప్రజాధనాన్ని దుబారా చేయకూడదని నిజ జీవితంలో ఆచరించి చూపించారు, వ్యవసాయ కార్మికుల సమస్యల మీద నిర్దిష్టమైన అవగాహనతో వ్యవసాయస్ కార్మిక సంఘం ఏర్పాటు చేసి కూలీలు సమస్యలు పరిష్కారం కోసం కృషిచేశారు, కార్మికులు,రైతాంగం,ప్రజా సమస్యలపై సుందరయ్య గారిని ఆదర్శంగా తీసుకుని సిపిఎం ముందుకెళుతుందని అన్నారు,ఈ వర్ధంతి సభలో సిపిఎం, ప్రజా సంఘాలు నేతలు కె.అశ్విరాథం, జే.ధర్మరాజు, సిహెచ్.ప్రకాష్, డి.అగస్టీన్, కే.ఝాన్సీ, వై.నవీన్, కే.మరియదాసు,తదితరులు పాల్గొన్నారు...

నేరాలపై శక్తి టీం ఆధ్వర్యంలో అవగాహన

చీరాల మే 19 (మనసులో మాట).. సబ్ డివిజన్ పరిధిలో నేరాలపై శక్తి టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మంగళవారం జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ ఆదేశాల మేరకు, డీఎస్పీ మొహమ్మద్ మోయిన్ సూచనలతో సబ్‌డివిజన్ శక్తి టీం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక రూరల్ మండలం తోటవారిపాలెం తాళ్లు ఫ్యాక్టరీలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు మరియు పోతరాజు శిలా దగ్గర రెండు ప్రదేశాల్లోప్రత్యేక అవగాహన కార్యక్రమాలు శక్తి టీం బృందం ఏర్పాటు చేశారు. అవగాహన కార్యక్రమాలు రూరల్ సీఐ సుధాకర్, ఇపురుపాలెం ఎస్సై చంద్రశేఖర్ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమాలలో శక్తి టీమ్ కానిస్టేబుల్ కె. సుబ్బారావు మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద కాల్స్, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలు, బాలికలు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఫ్యాక్టరీ మహిళా కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు తెలుగు కార్టూని స్టుల దినోత్సవం

కార్టూనిస్టు గా ప్రతిభ చాటిన తెనాలి వాసి కృష్ణ శ్రీ





తెనాలి మే19(మనసులో మాట).. కళలకు కాణాచిగా పేరుగాంచిన ఆంధ్ర ప్యారిస్ తెనాలిలో ఒక్క కళని మాత్రం దివిటి పెట్టి వెతకాలేమో అనిపిస్తుంది. ఆ కళే వ్యంగ్య చిత్రకళ. దానిలో ప్రసిద్ధి పొందారు పణిదెపు వెంకటకృష్ణ. వెంకటకృష్ణ ఎంఏ పెయింటింగ్, డిప్లమా ఇన్ ఫైన్ ఆర్ట్స్, టిటిసిలో విద్యార్హత సాధించారు. ప్రస్తుతం తెనాలి మండలం పెదరావూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిత్రకళోపాధ్యాయు లుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వెంకటకృష్ణ తెనాలి తాలూకా హైస్కూల్ లో చదువుతున్న రోజుల్లో చిత్రకళోపాధ్యాయులు స్వర్గీయ పడవల నారాయణ రావు, కృష్ణ వేసిన బొమ్మలు చూసి,చెన్నై లో డ్రాయింగ్ పరీక్షలు నిర్వహిస్తారు అని, తాను శిక్షణ ఇస్తాను రమ్మని పిలవడంతో, నారాయణరావు శిష్యరికంలో డ్రాయింగ్ లో మెలకువలు నేర్చుకున్నారు.శిక్షణ లో కృష్ణ కు కలిమికొండ సాంబశివరావు (కలిమిశ్రీ) అనే కార్టూనిస్ట్ పరిచమ య్యారు.కృష్ణ చమత్కారమైన మాటలు,ఫన్నీగా ఉండటాన్ని గమనించిన కలిమిశ్రీ , కృష్ణ ను నువ్వు కూడా కార్టూన్స్ వేయమని ప్రోత్సహించగా కృష్ణ కూడా కార్టూన్స్ వేయడం మొదలు పెట్టారు.అలా వ్యంగ్య చిత్రకళ వైపు దృష్టి సారించారు.మూడు దశాబ్దాలుగా ఇప్పటికి వందల కార్టూన్స్ వేశారు. సంధ్యా సాయంకాలం దినపత్రిక, తెనాలి టైమ్స్ వార

పత్రిక లో కాలమ్ కార్టూనిస్ట్ గా అనుభవం సంపాదించారు. కృష్ణశ్రీ కలం పేరుతో కార్టూన్స్,కవితలు రాస్తూ రాజకీయ వార పత్రిక లో మొదటిగా ప్రచురణ కు నోచుకోగా విజయ,వనితా జ్యోతి, వనిత,ఇల్లు ఇల్లాలు,రచన, ఆంధ్రప్రభ,ఆంధ్ర జ్యోతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రభూమి, స్వాతి,సుమన, శ్రీకారం, శ్రీహిత, సంతోషం, మొదలగు దిన వార పక్ష మాస పత్రికల్లో జోక్స్, కార్టూన్స్, ప్రచురిత అయ్యాయి. కృష్ణ శ్రీ వేసిన కార్టూన్ ప్రదర్శనలు 2026 సంవత్సరంలో పూణే లో 3వ పూణే కార్టూన్ ఫెస్టివల్లో కార్టూన్స్ ప్రదర్శన జరిగింది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్టూనిస్ట్స్, బెంగుళూరులో, ప్రపంచ తెలుగు మహా సభలు 2017లో హైదరాబాద్, మంగళగిరిలో తెలుగు కార్టూనిస్ట్స్ అసోసియేషన్ వారి కార్టూన్ ప్రదర్శన విజయవాడలో, 100 మంది తెలుగు కార్టూనిస్ట్ ల కార్టూన్ ప్రదర్శన 2019,విజయవాడలో భారత్ టాలెంట్స్ దసరా ఫెస్ట్ 2018లో తూర్పుగోదావరి జిల్లా ర్యాలీలో ఇంకా అనేక చోట్ల కార్టూన్ ప్రదర్శనలు నిర్వహించారు. కార్టూనిస్టుగా కృష్ణ శ్రీ ఎన్నో అవార్డులు రివార్డులు సాధించారు.

భారత్ టాలెంట్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా మరియు సాంస్కృతిక శాఖ సంయుక్తంగా ఇచ్చిన అవార్డులు.భారత్ వ్యంగ్య చిత్ర కళా భూషణ్, భారత్ వ్యంగ్య చిత్ర కళాశ్రీ .భారత్ టాలెంట్స్ ఉగాది ఎ, స్ట్ అవార్డు,ప్రపంచ తెలుగు మహాసభలలో ప్రత్యేక అవార్డు, తరుణీ తరంగాలు మాతృ దినోత్సవం, ప్రధమ, ఓటు అవగాహన పై రాష్ట్ర స్థాయి కార్టూన్ పోటీల్లో ద్వితీయ బహుమతి, తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణా రాష్ట్ర కార్టూనిస్టుల సంక్షేమ సంఘం నిర్వహించిన కార్టూన్ పోటీల్లో ప్రత్యేక బహుమతి. మార్చి 2026 న నరసరావుపేట లో నేస్తం ఆంధ్రప్రదేశ్ కార్టూనిస్ట్ ల సంఘం (ఆకాసం) సంయుక్తంగా నిర్వహించిన కార్టూన్ పోటీల్లో,స్పాట్ కార్టూన్ పోటీల్లో నగదు బహుమతి పొందారు.



ఇండియన్ హ్యూమనిట్స్, మూఢనమ్మకాల పై ప్రత్యేక బహుమతి. ఇంకా అనేక సాంస్కృతిక సేవ సంస్థల నుండి కార్టూన్ కళ లో బహుమతులు గెలుచుకొని ప్రముఖుల మన్ననలు పొందారు.కృష్ణ శ్రీఅభిమాన కార్టూనిస్ట్ బాపు, డా.జయదేవ్ అని చెప్పారు.కార్టూనిస్ట్ గా ఇంకా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని, విద్యార్థులకు ఈ కళ యందు శిక్షణ ఇచ్చి యువ కార్టూనిస్ట్ లను సమాజానికి అందించాలని, మొదటి నుండి ఈ కళలో మహిళా కార్టూనిస్టులు కొరత ఉంది, వారికి శిక్షణ నిచ్చి మహిళా కార్టూనిస్టులని తయారు చేయాలన్నదే తన ధ్యేయమని కృష్ణ శ్రీ తెలిపారు.కృష్ణ శ్రీ ఆశయాలు నెరవేరాలని కోరుకుందాం.





కామ్రేడ్ సుందరయ్య వర్ధంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ

తెనాలి మే 19 (మనసులో మాట).. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండలంలోని కంచర్లపాలెం గ్రామంలో పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం తెనాలి రూరల్ కార్యదర్శి ములకా శివ సాంబిరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. భావనారాయణ, మాజీ సర్పంచ్ చుక్కపల్లి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన పార్టీ నాయకులు

యడ్లపాడు మే 19 మనసులో మాట.. పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా యడ్లపాడులోని పోపూరి రామారావు విజ్ఞాన కేంద్రం లో మంగళవారం నిర్వహించిన స్మారక కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సుందరయ్య చేసిన ప్రజాసేవ, రైతు-కార్మిక ఉద్యమాల్లో ఆయన పోషించిన పాత్రను గుర్తుచేశారు. సమాజంలో సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వై రాధాకృష్ణ జరుగుల శంకర్రావు,ముత్తవరపు సీతారామయ్య , సీనియర్ నాయకులు,పోపూరి సుబ్బారావు, నూతలపాటి కాళిదాసు,కల్లూరి రాముడు, వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు పల్లికోనలో ఉచిత మెగా వైద్య శిబిరం

భట్టిప్రోలు మే 19 మనసులో మాట.. భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామంలో విజయలక్ష్మి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ వారి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా డాక్టర్ మల్లోలు చిరంజీవి ఆధ్వర్యంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు,గ్రామ పెద్దల సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం గురువారం నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిబిరాన్ని మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు ప్రారంభిస్తారని తెలిపారు.ఈ శిబిరంలో పలువురు వైద్యులు పాల్గొని పలురకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు.

నిజమైన లబ్ధిదారులకు మత్స్యకార సేవ పథకం అందే విధంగా

అధికారులు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

బాపట్ల మే19 (మనసులోమాట).. మంగళవారం, స్థానిక కలెక్టరేట్లోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లాస్థాయి మత్స్యకారుల సేవలో పథకం అమలు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని రాష్ట్రస్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నెల్లూరు జిల్లా, కావలి మండలం, తుమ్మలపెంట గ్రామంలో ప్రారంభిస్తున్నట్లు ఆయన చెప్పారు. తుమ్మలపెంట గ్రామంలో జరిగే కార్యక్రమాన్ని, ముఖ్యమంత్రి ప్రసంగ ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించే విధంగా పిజిఆర్ఎస్ హాలులో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు సముద్రంలో వేట నిషేధ కాలంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురు కాకుండా ప్రభుత్వం భృతిని లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలోకి నేరుగా డిబిటి పద్ధతిలో జమ చేయనున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 1000 కిలోమీటర్ల తీర ప్రాంతంలో చాలా మంది మత్స్యకారులు సముద్రంలోని మత్స్య సంపద పై ఆధారపడి జీవిస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 15 తేదీ నుండి జూన్ 14 వరకు 61 రోజులపాటు చేపలు పిల్లలు పెట్టే సమయంలో మత్స్య సంపదను పెంపొందించడానికి చేపల వేట నిషేధాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు. మత్స్యకారుల కుటుంబాలు ఈ కాలంలో ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందని ఆయన అన్నారు.రాష్ట్రస్థాయిలో బాపట్ల జిల్లా మత్స్య సంపద ఉత్పత్తిలో 5వ స్థానంలో ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. జిల్లాలో 25-26 సంవత్సరంలో ఇప్పటివరకు సుమారు 1,73,957 మెట్రిక్ టన్నుల వివిధ రకాల చేపల ఉత్పత్తిని, 1,90,187 మెట్రిక్ టన్నుల రొయ్యల ఉత్పత్తిని సాధించినట్లు ఆయన చెప్పారు. సముద్రపు వేట కాల నిషేధ భృతి కింద ఈ సంవత్సరం జిల్లాలో 14,447 మత్స్యకార కుటుంబాలకు 28.89 కోట్ల రూపాయలను ఈరోజు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాకు జమ అవుతున్నట్లు ఆయన చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలకు ఎన్నో పథకాలను, రాయితీలను అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఇప్పటివరకు 2,841 సముద్ర వేట బోట్లకు 1.89 కోట్ల రూపాయల ఆయిల్ సబ్సిడీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన 17 మంది మత్స్యకారులకు నష్టపరిహారం మంజూరు కొరకు ప్రతిపాదనలు ప్రభుత్వంకు పంపినట్లు ఆయన తెలిపారు. ఆక్వా రైతులకు 9,340 విద్యుత్ కనెక్షన్లు ఇచ్చినట్లు, వాటిలో 5,141 కనెక్షన్లకు 1.50 పైసలకు విద్యుత్ సబ్సిడీపై అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సబ్సిడీని నాన్ ఆక్వా జోన్ కు కూడా వర్తింపజేసేందుకు ప్రభుత్వంకు ప్రతిపాదనలు పంపినట్లు ఆయన చెప్పారు. చంద్రన్న పెన్షన్ కానుక కింద 50 సంవత్సరాలు దాటిన మత్స్యకారులకు నెలకు 4000 రూపాయలు చొప్పున జిల్లాలో 4,111 మంది లబ్ధి పొందుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 450 కోట్ల రూపాయలతో నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ ఫేస్ - 2 పనులు మొదలుపెట్టి 60 శాతం పనులు పూర్తయినట్లు ఆయన చెప్పారు. పి ఎం ఎం ఎస్ వై పథకం కింద జిల్లాలో రెండు బయోఫ్లాక్స్ యూనిట్స్, క్యాబ్ హేచరీ యూనిట్ లను మంజూరు చేయబడి నిర్మాణ దశలో ఉన్నాయని ఆయన తెలిపారు. సి ఆర్ సి ఎఫ్ వి పథకం కింద జిల్లాలో కోస్టల్ విలేజ్ డెవలప్మెంట్ కొరకు అడవి గ్రామం బాపట్ల మండలం మరియు గొంది సముద్రం నిజాంపట్నం మండలం లో మొదటి విడతగా 66.15 లక్షలు మంజూరు కాబడి త్వరలో నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. సముద్రపు నాచు మొక్కల పెంపకం ద్వారా అధిక లాభాలు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలో సముద్రం మొక్కల అభివృద్ధికి ఎనిమిది ప్రాంతాలను నిర్దేశించగా అందులో బాపట్ల జిల్లాలో చిన్నగంజాం మండలం ఏటి మొగ గ్రామంలో సముద్రం నాచు మొక్కల పెంపకం జరుగుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ పెంపకం బాపట్ల జిల్లాలో జరుగుతున్నందుకు చాలా గర్వంగా ఉందని ఆయన అన్నారు. ఈ సముద్ర నాచు మొక్కల పెంపకం పై రాబోవు రోజుల్లో శిక్షణా తరగతులు ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

జిల్లాలో పర్యాటక రంగం దినదినాభివృద్ధి చెందుతున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ చెప్పారు. పర్యాటక రంగాన్ని, మత్స్యకారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందితే మత్స్యకారులకు ఉపాధి కలుగుతుందని, తద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన అన్నారు. సూర్యలంక బీచ్ లో ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఉండేందుకు బీచ్ సూపర్వైజర్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. రాబోవు రోజుల్లో కోస్టల్ రెగ్యులారిటీ జోన్ ఏర్పాటుచేసి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. పర్యాటక రంగ అభివృద్ధిలో మత్స్యకారులకు ఏమైనా సమస్యలు ఉంటే వాటిని జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని, అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులపై ప్రత్యేక ప్రేమ చూపిస్తుందని, వారికి ప్రభుత్వం ఎప్పుడూ అండదండలు అందిస్తుందని ఆయన అన్నారు. రేపల్లె, చీరాల, బాపట్ల ప్రాంతంలో సముద్రంపై ఆధారపడి జీవిస్తూ, ధైర్యంగా నిరంతరం సముద్రంపై ఉంటూ, సముద్ర ఆటుపోట్లను తట్టుకొని నిలబడి, కొన్నిసార్లు ప్రాణాలను కోల్పోతున్న మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం ఆసరాగా ఉంటుందని ఆయన అన్నారు. సముద్రంలో చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకార కుటుంబాల జీవనానికి ఆటంకం కలగకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార సేవ పథకం కింద రేపల్లె నియోజకవర్గం లో 8339 మంది, బాపట్ల నియోజకవర్గంలో 1855 మంది, చీరాల నియోజకవర్గంలో 3032 మంది, పర్చూరు నియోజకవర్గంలో 1221 మంది లబ్ధిదారులకు 28.894 కోట్ల నిషేధ భృతిని అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగాన్ని మరియు మత్స్య సంపద రంగాన్ని అభివృద్ధి చేయుటకు రీఫిల్డ్ రోడ్లు నిర్మాణం చేపట్టినట్లు ఆయన చెప్పారు. రాబోవు రోజుల్లో కోస్టల్ ఏరియాలో కొత్త కారిడార్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. మత్స్యకారులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వారి తరుపున ప్రశ్నించి పోరాడడానికి ముందుంటానని ఆయన అన్నారు. మత్స్య శాఖ సొసైటీలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన అన్నారు. సొసైటీల అభివృద్ధి వలన మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వ గ్రాంట్లు అందుతాయని తద్వారా మత్స్యకార జాతికి సంపూర్ణ సహకారం అందుతుందని ఆయన అన్నారు. మత్స్యకార వ్యక్తుల ఐక్యతే వారి అభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా చీరాల శాసనసభ్యులు ఎం ఎం మాలకొండయ్య మాట్లాడుతూ, మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రవాణా సౌకర్యాలు మెరుగుపడుటకు ప్రభుత్వం కొత్త రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. మత్స్యకారులు జరిగిన కాలాన్ని మర్చిపోక, ప్రస్తుత కాలాన్ని గమనించాలన్నారు. సముద్రంలో మత్స్యకారులకు ఏమైనా జరిగితే చంద్రన్న బీమా పథకం కింద వారికి 10 లక్షల వరకు నష్టపరిహారం ప్రభుత్వం అందిస్తుందని ఆయన చెప్పారు. మత్స్యకారుల బోట్లు నిలుపుదలకు కొన్ని ప్రాంతాలలో హార్బర్లు ఉన్నాయని, హార్బర్లు లేని చోట బోట్ల నిలుపుదలకు ప్రభుత్వం స్థలం కేటాయిస్తుందని అందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. నియోజకవర్గ స్థాయిలో మత్స్య సంపదను నిలువ చేసేందుకు గోడౌన్లు, కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తున్నట్లు ఆయన చెప్పారు. మత్స్యకారుల సాహసోపేతమైన వృత్తికి ప్రభుత్వం చేయూత ఇస్తుందన్నారు. సొసైటీలు నిజాయితీగా పనిచేసి ఉన్న ఇబ్బందులను అధిగమించి ముందుకు వెళ్లాలన్నారు. ఈ ప్రాంత మత్స్యకారులు చాలా నెమ్మదస్తులని వారి పని వారు చేసుకు పోతున్నారని ఆయన అన్నారు. వృత్తి తో పాటు చదువు పైన దృష్టి పెట్టాలన్నారు. చదువుకుంటే మూఢనమ్మకాలు ఉండవన్నారు. కష్టపడే వారికి న్యాయం జరగాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని గమనించి సమాజంలో అన్ని వర్గాలు లాగా మత్స్యకార కుటుంబాలు ఆలోచన చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు.

ఈ సందర్భంగా అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాపారావు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అనేక రకాల పథకాలను ప్రవేశపెడుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. దమ్ము, ధైర్యం,నీతి,నిజాయితీ ఉన్నవారు మత్స్యకాలని ఆయన అన్నారు. మత్స్యకారుల భరోసా కింద 20 వేల ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. మత్స్యకారులకు జెట్టీలు,కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. మత్స్యశాఖ అధికారులు మత్స్యకారులకు ఎప్పుడు అండగా ఉంటూ వారికి ప్రభుత్వ పథకాలు గురించి తెలియజేస్తూ వారిని ఆదుకోవాలని ఆయన అన్నారు.

కార్యక్రమం అనంతరం జిల్లాలో మత్స్యకార సేవ పథకం కింద లబ్ధి పొందుతున్న 14,447 మందికి సంబంధించిన వేట నిషేధ మృతి 28 కోట్ల 89 లక్షల 40000 రూపాయల చెక్కును బాపట్ల, చీరాల శాసనసభ్యులు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు.

బాపట్ల జిల్లాలో పర్యాటక రంగ లోగో తో గోని సంచులను మెప్మా ద్వారా శ్రీ లక్ష్మీదేవి మహిళా పొదుపు సంఘం వారిచే తయారు చేయించి అమ్మకాలకు అందుబాటులో ఉంచుతున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆగోని సంచులను బాపట్ల, చీరాల శాసనసభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, అనగాని శివప్రసాద్,అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ రామకృష్ణ, నగేష్, డెల్టా ప్రాజెక్టు మేనేజర్ పంతాని మురళి, మత్స్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ గాలి దేవుడు, మత్స్య శాఖ అధికారులు, మత్స్యకారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



రానున్న ఐదు రోజులు పెరగనున్న ఉష్ణోగ్రతలు..

- 40 నుంచి 42 డిగ్రీలు ఉండవచ్చని సూచిస్తున్న వాతావరణ శాఖ..
- చిన్నారులు, వృద్ధులు అప్రమత్తం గా ఉండాలంటున్న వైద్యులు..

చిలకలూరిపేట, మే 19, మనసులో మాట.. రానున్న ఐదు రోజుల్లో భానుడు ప్ర చండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. ఇకపై 40 నుంచి 42 డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉంది. ఉద యం 10 గంటలు దాటితే బయట కు వెళ్లడం చాలా ప్రమాదకరం. వేస విలో విద్యార్థుల పట్ల జాగ్రత్తలు తీ సుకోవడం తప్పనిసరి, పిల్లల విష యంలో తల్లిదండ్రులుఅప్రమత్తంగా వ్యవహరించ కుంటే వడ దెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంది. చిన్నా రులు,వృద్ధులు, బి.పి.,షుగర్, గుండె జబ్బులున్న వారు బాలింతలు,గ ర్భిణులు తేలిగ్గా ఆరిగేవాటిని, ద్ర వ పదార్థాలను తీసు కోవటం మం చిదని వైద్యులు చెప్తున్నారు. ఎం డ తీవ్రత పెరుగు తుండటంతో పి ల్లల ఆరోగ్యం పై దృష్టి సారించా ల్సిన అవసరం ఎంతైనా ఉందని వైద్యులుసూ చిస్తున్నారు. ప్రస్తుతం పాఠశాలలకు జూన్ 12వ తేదీ వర కు వేసవి సెలవులు ప్రకటించారు. దీంతో పిల్లలు ఆటల కోసం బయ టలకు తిరిగి వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంది. పిల్లల పట్ల జాగ్రత్త గా ఉండేందుకు సాయంత్రం 5 గం టల తర్వాత బయటకు పంపాలని వైద్యులు పేర్కొంటున్నారు... డీహై డ్రేషన్ చాలా ప్రమాదకరం...వేసవి లో బయట తిరిగితే కలిగే అనర్థా లు, సమస్యలు గురించి తల్లిండ్రు దులే పిల్లలకు అవగాహన కల్పిం చాలి. వేసవిలో చెమట అధికంగా పడు తుంది. దీనివల్ల శరీరంలో నీటి శా తం తగ్గిపోయి డీహైడ్రేష న్కు గురయ్యే ప్రమాదం ఉంది. దా హం వేసినా, వేయక పోయినా గం ట కోసారి మంచినీరు లేదా గ్లూకోజ్ కలిపిన నీరు, కొబ్బరి నీళ్లు నిమ్మ ర సం ఇవ్వాలి. వడదెబ్బ సోకితేగాలి వెలుతురు తగిలే మెత్తటి కాటన్ దుప్పటి పై పడు కోబెట్టాలి. ఎంటు వం టి పరిస్థితుల్లో నీటిని తాపరా దు శరీరం చల్లబడేలా నీటితో అద్ది న గుడ్డతో తుడవాలి. ప్రథమ చికి త్స అనంతరం ఆస్పత్రికి తీసుకెళ్లా లి. వేడి,ఉక్కపోత వల్ల చెమట ప ట్టిదద్దుర్లు వస్తాయి. వీటిని గోకడం వల్ల పుండ్లు ఏర్పడతాయి. మరికొ న్ని చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. వీటి బారిన పడకుండా రో జూ ఉదయం,సాయంత్రమే కాకుం డా మధ్య మధ్యలో స్నానం చేయిం చాలి. క్రీములు, శిలీంధ్రాలను అరిక ట్టే పౌడర్ రాయాలి. చర్మసంబంధ వ్యాధులు సంక్రమిస్తే వైద్యులను సంప్రదించాలి. వేసవి సెలవుల్లో పి ల్లలు ఎక్కువగా ఆడుకుంటూ ఉం టారు. దీంతో ఎక్కువగా నీళ్లు తా గేందుకు ఇష్టపడతారు. తీసుకునే ఆహారం తగ్గి పోతుంది. దీంతో శరీ రానికి కావాల్సిన పోషక ఆహారం విలువలు తగ్గిపోతాయి. ఈ లోటు ను నివారించేందకు నీటితో పాటు పోషకాలు అందించాలి. తేలికపాటి ఆహారం ఇవ్వాలి. వేసవిలో నూనె పదార్థాల జోలికి వెళ్లకుండా ఉడ డం మంచిది. బత్తాయి జ్యూస్ పు చ్చకాయలు పైనాపిల్ కర్బూజా వంటివి వీలైనంత ఎక్కువగా తీసు కోవడం మంచిది.

బాలల రక్షణే ధ్యేయం.. చట్టాలపై అవగాహనే ఆయుధం!

- లయన్స్ క్లబ్ హాల్‌లో(ఇస్లాంపేట సచివాలయం) ఘనంగా 'కిశోర వికాసం' సదస్సు
- బాల్య వివాహాలు చేస్తే కఠిన శిక్షలు-డీసీపీఓ ఎం. శౌరిరాజు హెచ్చరిక

నరసరావుపేట మే 19 (మనసులో మాట):స్థానిక లయన్స్ క్లబ్ హాల్ సచివాలయంలో బాలల హక్కులు, వారి సంరక్షణే ధ్యేయంగా "కిశోర వికాసం" చైతన్య సదస్సు మంగళవారం అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది. "చట్టాలపై అవగాహన – వాటి ఆవశ్యకత" అనే ముఖ్య ఇతివృత్తంతో నిర్వహించిన ఈ సదస్సుకు జిల్లా బాలల రక్షణ అధికారి ఎం.శౌరిరాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టం మరియు విద్యా హక్కు చట్టం లపై కిశోర బాలబాలికలకు సమగ్రమైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీపీఓ ఎం.శౌరిరాజు మాట్లాడుతూ అప్రాప్త వయస్కులైన బాలికలను వేధించినా, ప్రలోభాలకు గురిచేసి అపహరించడానికి ప్రయత్నించినా 'పోక్సో' చట్టం కింద కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ చట్ట పరిజ్ఞానాన్ని కలిగి ఉన్నప్పుడే ఆపదలను తిప్పికొట్టగలరని స్పష్టం చేశారు. అనంతరం 'నీడ్స్' సామాజిక సేవా సంస్థ ప్రతినిధి బి.రామచంద్రరావు మాట్లాడుతూ చట్ట ప్రకారం అమ్మాయిలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు 21 ఏళ్లు నిండకుండా వివాహాలు చేయడం నేరమన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించినా జరిపించినా ఆ వేడుకకు హాజరైన వారికి సైతం రెండేళ్ల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా విధిస్తారని పేర్కొన్నారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ ఎం. జోజిఅమ్మ మాట్లాడుతూ మాయమాటలు నమ్మి, తాత్కాలిక ప్రలోభాలకు లోనై జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు హితవు పలికారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సదస్సులో ఏఎన్ఎం పి.రాణి మాట్లాడుతూ కిశోర బాలికలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు గానూ బాలికలందరూ తప్పనిసరిగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించుకోవాలని పిలుపునిచ్చారు. సచివాలయ విలేజ్ రెవెన్యూ అధికారి అమృత మాట్లాడుతూ ఆడపిల్లలు ఉన్నత విద్యావంతులై స్వయం శక్తితో తమ కాళ్లపై తాము నిలబడినప్పుడే సమాజంలో నిజమైన ప్రగతి సాధ్యమవుతుందన్నారు. అనంతరం సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ఎం.జాన్సన్ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యే బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని ఆకాంక్షించారు. ఈ చైతన్య సదస్సులో డీసీపీఓ ఎం.శౌరిరాజు, ఐసీడీఎస్ సూపర్వైజర్ ఎం. జోజిమ్మ, నీడ్స్ ఎన్జీవో ప్రతినిధులు ప్రవీణ్ ప్రేమ్ కుమార్, సచివాలయ సిబ్బందితో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, స్థానిక ప్రతినిధులు తమ్మరున్, నిలోఫిషా, ఎస్కే మోహినుద్దీన్, ఎస్కే రోషన్ మరియు పెద్ద సంఖ్యలో కిశోర బాలబాలికలు పాల్గొన్నారు.

అనధికార వెంచర్లకు అధికారిక విద్యుత్ సప్లైనా?

కారంపూడి, మే 19, (పల్నాడు జిల్లా) మనసులో మాట : కారంపూడి మండలంలో ఆర్ అండ్ బి రహదారులు ఉన్న గ్రామాలలో రోడ్లకు సమీపంలో ఉండే విధంగా వేస్తున్న లేఅవుట్లకు ఆయా గ్రామ పంచాయతీల అనుమతులు లేకుండా విచ్చలవిడిగా అనధికారిక లేఅవుట్లు (వెంచర్లు) వేశారని తెలుసుకుని, అనధికార లేఔట్ల అధిపతులకు నోటీసులు జారీ చేయుటకు ప్రత్యేక అధికారి మరియు కారంపూడి మండల అభివృద్ధి అధికారి అయిన ఘంటా శ్రీనివాసరెడ్డి వెంచర్ల వద్దకు వెళ్ళగా అక్కడ వెంచర్ల అధిపతులుగాని, వారికి సంబంధించిన వారు గాని, అందుబాటులో లేకపోవడంతో నోటీసులు ఇవ్వలేదని కారంపూడి మండల అభివృద్ధి అధికారి ఘంటా శ్రీనివాసరెడ్డి తెలిపారు. వినుకొండ రోడ్ లోని ఒక అనధికార వెంచర్ అధిపతికి ప్రభుత్వ భూమిలో లేఅవుట్ వేసినందుకు గతంలో నోటీసులు ఇచ్చామని, వారి వద్ద నుండి ఎటువంటి సమాధానం రాకపోవటంతో మరొక నోటీసు ఇచ్చుటకు వెళ్ళగా వారు కూడా అందుబాటులో లేకపోవడంతో వెనుతిరిగి వచ్చామని చెప్పారు. మరియు ప్రభుత్వ భూములను కూడా ఆక్రమించుకుని వెంచర్లు వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పై అధికారుల నుండి ఆదేశాలు రావడంతో మేము నోటీసులు జారీ చేస్తున్నామని, ఇది తెలుసుకున్న లేఅవుట్ల అధిపతులు మాకు అందుబాటులో లేకుండా పోతున్నారని చెప్పారు. నరసరావుపేట రోడ్లోని వెంచర్ల లోను, మిట్టమీద ఆంజనేయస్వామి గుడి వద్ద, అలాగే మాచర్ల రోడ్ లోని ఎన్ ఎస్ పి కాలువ ప్రక్కన వేసిన వెంచర్ లోను ఎన్ఎస్పి వారి భూములు ఉన్నాయని, వినుకొండ రోడ్ లోని ఆదినారాయణ కాలనీ వద్ద వేసిన వెంచరు మొత్తం ప్రభుత్వ భూమని, ఇంకా పాత మ్యాట్రిక్స్ పవర్ ప్లాంట్ ఎదురుగా వేసిన లే అవుట్, నరసరావుపేట రోడ్ లోని పెట్రోల్ బంక్ ఎదురు వేసిన లేఔట్ కు, ఇంకా కారంపూడి మండలంలో వేసిన లేఔట్లకు వేటికి కూడా ఆయా గ్రామ పంచాయతీల అనుమతులు లేవని, ఆయా భూములను ఆయా వెంచర్ల అధిపతులు నివాస ప్రదేశాలుగా మార్చుకుని లేఅవుట్లు వేశారని చెప్పారు.

ఇలాంటి ప్రభుత్వ భూములలో వేసిన అనధికార వెంచర్ల ద్వారా ప్రజల వద్ద లక్షలాది రూపాయలను వసూలు చేస్తున్నా, పంచాయతీ అధికారులు గానీ, ప్రభుత్వ అధికారులు గానీ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు అని కారంపూడి మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ఇలాంటి కొన్ని అనధికార వెంచర్లలో ఇప్పటికే గృహాలు నిర్మించడం కూడా జరిగిందని వాటికి కరెంటు డిపార్ట్మెంట్ వారు ఎలా కరెంటు ఇస్తున్నారని ప్రజలు నిలదీస్తున్నారు. అనధికార లేఔట్లకు విద్యుత్ శాఖ వారు ట్రాన్స్ఫార్మర్లను అమర్చి కరెంటు ఇవ్వటానికి ఏ డాక్యుమెంట్స్ తీసుకుంటున్నారని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు?. ఒక సామాన్యుడు ఇల్లు కట్టుకోవాలంటే ముందుగా కరెంటు కొరకు అర్జీ పెట్టుకుంటే,ఇల్లు నిర్మాణంలో ఉన్నది కనుక దానికి మీటర్ బిగించాలంటే వ్యాపార నిమిత్తం క్యాటగిరి 2 లో డిపాజిట్లు చెల్లించాలని, మీ ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు కరెంట్ బిల్లు కేటగిరి 2 లో వస్తుందని, మీ ఇంటి నిర్మాణం పూర్తయిన తదుపరి దానిని ఇంటి నిమిత్తముగా కేటగిరి 1 లోకి మార్చుకోవచ్చని నీతులు చెప్పే విద్యుత్ సిబ్బంది, విద్యుత్ శాఖ మండల అధిపతులు మరి పంచాయతీ అనుమతులు లేకుండానే వేస్తున్న వెంచర్లకు కరెంటు ఎలా ఇస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. నిద్ర నటిస్తున్న విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు అయినా ఇలాంటి వాటిపై స్పందించడం లేదని, పేదవాడు కట్టుకునే ఇంటి పైకి మాత్రం దండెత్తి వస్తున్నారని ఘాటుగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

జిల్లా స్వర్ణ గ్రామ కార్యాలయం

ఆకస్మిక తనిఖీ

చీరాల మే 19: (మనసులో మాట).. జిల్లా స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు అధికారిణి సిహెచ్ విజయలక్ష్మి ఈరోజు చీరాల మండల పరిధిలోని సాల్మన్ సెంటర్ స్వర్ణ గ్రామ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.గత రెండు నెలల నుండి సాల్మన్ సెంటర్ స్వర్ణ గ్రామ కార్యాలయం ఐవిఆర్ఎస్ లో నెగటివ్ రావడం గురించి విచారణ నిర్వహించగా కార్యాలయంలో కొంతమంది సిబ్బంది అన్ అథరైజ్డ్ డిప్యూటేషన్ లో ఉండడం గమనించి కలెక్టర్ గారి ఆదేశాలు కాకుండా మండల స్థాయిలో డిప్యూటేషన్ ఆర్డర్లు ఎవరైనా ఇచ్చి ఉంటే అవి పని చేయవు అని సంబంధిత ఎంపీడీవో , ఎమ్మార్వో వారికి తెలియజేశారు.అలాగే రాబోవు ఐవీఆర్ఎస్ లో సంతృప్తి కరస్థాయి సాధించుటకు గ్రామ పరిధిలో పూర్తిస్థాయి అవగాహన కల్పించమని తెలియజేశారు. కార్యాలయానికి వచ్చు ప్రజలతో మర్యాదగా నడుచుకొని వారికి ప్రతి విషయాన్ని క్లుప్తంగా తెలియజేయమని సూచించారు.ఈ తనిఖీలో వారి వెంట చీరాల మండల ఎంపీడీవో చీ.విజయ, మండల స్వర్ణ గ్రామ అధికారి వీ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దాతలు ఎవరైనా ఉంటే సహాయం చేయగలరు

చిలకలూరిపేట రూరల్ మే 19 మనసులో మాట.. కావూరు గ్రామానికి చెందినటువంటి తమ్ములూరి అంజలి (32) ఈమెకు ముగ్గురు పిల్లలు ఉన్నారు.గత 3 సంవత్సరాల నుండి తమ్ములూరి అంజలి (32) కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఒక ప్రయివేట్ హాస్పిటల్ లో చికిత్స చేయిస్తూ వారి కుటుంబ సభ్యులు అప్పులు చేసి 15 లక్షల వరకు వారి శక్తికి మించి ఖర్చు చేసి ఇప్పటివరకు ఆమె ప్రాణాన్ని కాపాడుకుంటూ వచ్చారు. ఐనా ప్రయోజనం లేకుండా పోయింది ఇప్పుడు ఆమె రెండు కిడ్నీలు పాడైపోయాయి. త్వరగా కిడ్నీ మార్పిడి చేస్తేనే ఆమె బ్రతుకుతుంది అని డాక్టర్స్ చెప్పగా.అంజలి యొక్క తల్లి కిడ్నీ ఇవ్వడానికి సిద్ధపడింది. ఆపరేషన్ ఖర్చులు ప్రభుత్వ పెద్దల ద్వారా సీఎంరిలీఫండ్ నుండి చేయిస్తున్నారు. ఐనప్పటికీ ఆపరేషన్ అనంతరం వారికి ఇంకా 4 నుండి 5 లక్షల వరకు సొంత ఖర్చులు ఉంటాయి ఇకపై అప్పుగా కానీ, సొంతగా కానీ డబ్బులు తెచ్చి ఖర్చు పెట్టుకునే స్థోమత వారివద్ద లేదు.ఆ కుటుంబం సహాయం కోసం ఎదురుచూస్తున్నారు దాతలు ఎవరైనా ఉంటే పెద్దమనసుతో సహాయం చేయగలరని వేడుకుంటున్నారు. సహాయం చేయాలి అనుకున్న వాళ్ళు క్రింది నెంబర్ కి ఫోన్ పే చేయగలరు. తమ్ములూరి బ్రాహ్మయ్య ఫోన్ పే నెంబర్ :- 8688472430

ధర తక్కువ.. నాణ్యత ఎక్కువ,'రెడ్ క్రాస్' జనరిక్ మెడికల్స్

నరసరావుపేటలో జనరిక్ మెడికల్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే చదలవాడ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ షేక్ పర్వీన్ సుల్తానా

నరసరావుపేట మే 19 (మనసులో మాట): పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన, చౌకైన మందులను అందుబాటులోకి తీసుకురావడమే ధ్యేయంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరో ముందడుగు వేసింది. నరసరావుపేటలోని శృంగేరి శంకరమఠం సమీపంలో ఉన్న రెడ్ క్రాస్ ఆవరణలో పల్నాడు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "రెడ్ క్రాస్ జనరిక్ మెడికల్ షాప్" ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మరియు పల్నాడు జిల్లా ఔషధ నియంత్రణ అధికారి (డ్రగ్ ఇన్‌స్పెక్టర్) షేక్ పర్వీన్ సుల్తానా సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ఈ మెడికల్ షాప్‌ను ప్రారంభించారని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ సమాజంలో నిరుపేదలకు, సామాన్యులకు వైద్య ఖర్చులు భారం కాకూడదనే ఉద్దేశంతో రెడ్ క్రాస్ సొసైటీ ఈ జనరిక్ మెడికల్ షాప్‌ను ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమన్నారు. మార్కెట్‌లో లభించే ఖరీదైన బ్రాండెడ్ మందులతో సమానమైన నాణ్యత కలిగిన జనరిక్ మందులు ఇక్కడ చాలా తక్కువ ధరలకే లభిస్తాయని, ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సామాన్య ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి సేవా కార్యక్రమాలను పల్నాడు జిల్లాలో మరిన్ని విస్తరించాలని కోరుతూ, వీటికి తన వంతు పూర్తి సహకారం, మద్దతు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.మరో ముఖ్య అతిథి జిల్లా ఔషధ నియంత్రణ అధికారిణి షేక్ పర్వీన్ సుల్తానా మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నడిచే ఈ షాప్‌లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అత్యంత నాణ్యతా ప్రమాణాలు కలిగిన మందులను మాత్రమే విక్రయించడం జరుగుతుందని భరోసా ఇచ్చారు.ప్రజలు జనరిక్ మందుల పట్ల ఉన్న అపోహలను వీడి, తక్కువ ధరకే లభించే ఈ నాణ్యమైన ఔషధాలను ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.ఈ ఘన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా చైర్మన్ ఎం.ఆర్. శేషగిరిరావుతో పాటు వైస్ చైర్మన్ కే.యం.ఎన్.వి.శ్రీనివాస గుప్తా, కోశాధికారి డాక్టర్ నంద్యాల రాంప్రసాద్ రెడ్డి,మేనేజింగ్ కమిటీ సభ్యులు బత్తుల మురళి,డాక్టర్ ఎస్.రాంప్రసాద్ రెడ్డి,డాక్టర్ సృజన మరియు లైఫ్ మెంబర్స్, వాలంటీర్స్,రెడ్ క్రాస్ ప్రతినిధులు, సిబ్బంది,రాజకీయ నాయకులు, పలువురు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఫోక్సో చట్టం ద్వారా బాలికలకు రక్షణ

కొల్లూరు మే19(మనసులో మాట): ఫోక్సో చట్టం అమలు చేయుట ద్వారా కిశోరీ బాధితులకు రక్షణగా ఉందని కొల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సునీత అన్నారు. మంగళవారం కొల్లూరు 6 గాంధీనగరం అంగన్వాడి కేంద్రాల్లో కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా ఫోక్సో చట్టం ఆర్టిఈ చట్టాలపై కిశోరీ బాలికలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందస్సులో సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ స్మార్ట్ఫోన్ వినియోగం వల్ల కలిగే అనర్ధాలు బాలికలు ఆరోగ్య సమస్యలు సమాజంలో ఎదురయ్యే సమస్యలు బాలికల హక్కులు రక్షణగా ఉండే ప్రభుత్వ చట్టాలపై బాలికలకు అవగాహన కల్పించారు. బాలికలు ఆత్మవిశ్వాసం కలిగి ఉంటే తాము ఎంచుకున్న శిఖరాలను సమర్ధవంతంగా రాణించగలుగుతారన్నారు.బాలికలతో అపరిచితుడు ఎవరైనా మాట్లాడిన అసభ్యకరంగా ప్రవర్తించిన వెంటనే తల్లిదండ్రులకు లేదా పోలీసులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించుకోవాలి అన్నారు. కార్యక్రమంలో జిఎంఎస్ కే శిరీష అంగన్వాడి కార్యకర్తలు సత్యవతి చెంచులక్ష్మి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దోనేపూడి సెక్టార్ పరిధిలో...

దోనెపూడి సెక్టార్ పరిధిలోని చిన్న పులివర్రు అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ ఫజరున్నిసా ఆధ్వర్యంలో కిశోరి వికాస కార్యక్రమాలు మంగళవారం జరిగాయి. ఈ సమావేశంలో ఫజరున్నిసా మాట్లాడుతూ మహిళ సంబంధిత నేరాలు బాల్యవివాహాల వలన కలిగే అనర్ధాలు సైబర్ నేరాల గురించి బాలికలకు వివరించారన్నారు. అత్యవసర పరిస్థితులలో 100,112,1098,181 నెంబర్ల గురించి అవగాహన కల్పించారు కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు శ్రీదేవి రాజకుమారి కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా హనుమజ్జయంతి మహోత్సవాలు

తెనాలి మే19(మనసులో మాట).. స్థానిక షరాఫ్ బజార్లోని శ్రీ సువర్చలా సమేత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానంలో వార్షిక శ్రీ హనుమత్ జయంతి మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం శ్రీ మన్యు సూక్తం హోమము, సుందరకాండ పారాయణ,108సార్లు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ, సాయంత్రం శ్రీ సువర్చలా అమ్మవారికి లక్షమల్లెల విశేష పూజ కార్యక్రమాలు, స్వామివారికి విశేష పుష్పార్చన ఆలయ వంశపారంపర్య అర్చకులు రొంపిచర్ల శ్రీనివాస మూర్తి ఆధ్వర్యంలో ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈ.వో హరి ప్రసాద్ మాట్లాడుతూ హనుమత్ జయంతిని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 22వరకు జరిగే ఉత్సవాల్లో భక్తులందరూ విశేషంగా పాల్గొని స్వామివారినీ దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించాలని కోరారు.అర్చకులు ఆర్వీ కిరణ్ మాట్లాడుతూ 22వ తేదీ వరకు జరిగే వార్షిక హనుమజ్జయంతి ఉత్సవాలలో ప్రతిరోజు ఉదయం విశేష హోమాలు ,హనుమాన్ చాలీసా ,సుందరాకాండ పారాయణలు, సాయంత్రం విశేష పూజలు జరుగుతాయని వివరించారు.108 సార్లు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమంలో 195 మంది భక్తులు పాల్గొనడం జరిగిందని , అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి సంకీర్తన బృంద సభ్యులు , విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అవినీతి, దుర్మార్గాలకు నిలయం వైసీపీ

- నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ధ్వజం
- ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ తీరు మారలేదు!
- సొంత చెల్లెలిపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టించిన ఘనత ఆయనదే
- ఇంధన ధరల పెరుగుదలపై మాట్లాడే నైతిక అర్హత వైసిపికి లేదు
- కూటమి ప్రభుత్వ ప్రగతికి వైసీపీ శ్రేణులు సహకరించాలి

నరసరావుపేట మే 19 (మనసులో మాట): అవినీతి, దుర్మార్గాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలయంగా మారిందని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం స్థానిక గుంటూరు రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఘోర పరాజయంతో బుద్ధి చెప్పినా.. జగన్మోహన్ రెడ్డి గానీ, ఆ పార్టీ శ్రేణులు గానీ తమ తీరు మార్చుకోకపోవడం విచారకరమన్నారు. అమెరికాలో కూర్చుని జగన్మోహన్ రెడ్డి సొంత చెల్లెలిపై సోషల్ మీడియాలో అత్యంత అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తుంటే కనీసం ఖండించని స్థితిలో ఆ పార్టీ అధినేత ఉన్నారని ఎమ్మెల్యే విమర్శించారు. నాయకుడికి తగిన కార్యకర్తలు అన్నట్లుగా వైసీపీ శ్రేణుల ఆలోచనా విధానం పూర్తిగా దారి తప్పిందన్నారు. అనవసర వ్యాఖ్యలు, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టుల ద్వారా అబద్ధాన్ని నిజం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. దేశంలో,రాష్ట్రంలో ప్రధాని నరేంద్ర మోదీ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో అత్యంత సమర్థవంతమైన, పారదర్శకమైన పాలన సాగుతోందని డాక్టర్ చదలవాడ కొనియాడారు. కూటమి ప్రభుత్వ చొరవతో విద్యారంగంలో గణనీయమైన ప్రగతి సాధించామని, ఇటీవల విడుదలైన పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థులు సాధించిన అత్యుత్తమ మార్కులే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా అమెరికా–ఇరాన్ యుద్ధ వాతావరణం కారణంగా ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు 80 శాతం వరకు పెరిగాయని, చివరకు అమెరికాలోనూ భారీగా ధరల భారం పడిందని ఎమ్మెల్యే వివరించారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ దూరదృష్టి వల్ల మన దేశంలో కేవలం 3 శాతం పరిమితిలోనే ధరల పెరుగుదల ఉందన్నారు. భవిష్యత్తు ఇంధన కొరతను ముందే గుర్తించి ప్రజలను ప్రత్యామ్నాయాల వైపు అప్రమత్తం చేసినందుకు మోదీ, చంద్రబాబులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను ఎల్లప్పుడూ సాధారణ వ్యక్తిలా ఒకే వాహనంలో వార్డులన్నీ పర్యటిస్తూ, ధన–అధికార బలాలకు దూరంగా ప్రజల మధ్యే ఉంటానని స్పష్టం చేశారు. గత వైసీపీ పాలనలో తనపై అక్రమంగా 64 కేసులు నమోదు చేసి, పోలీసులతో దాడులు చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. నరసరావుపేటలో నాటి వైసీపీ నేతకు చెందిన ఒక విద్యార్థి.. అనూష అనే యువతిని దారుణంగా హత్య చేస్తే, తాము బాధితురాలి తరపున గట్టిగా పోరాడి, కలెక్టర్ ద్వారా తక్షణమే రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇప్పించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రజలు కుల, మత, రాజకీయాలకతీతంగా తనను గెలిపించారని, తాను ఎల్లప్పుడూ ప్రజల కోసమే పనిచేస్తానని పునరుద్ఘాటించారు. నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డితో పాటు వైసీపీ నేతలు ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించాలని హితవు పలికారు. ప్రస్తుత ప్రభుత్వ సాగిస్తున్న ప్రజా రంజక పాలనకు, అభివృద్ధికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. టీడీపీ,జనసేన,బీజేపీ కార్యకర్తలతో పాటు వైసీపీ కిందిస్థాయి శ్రేణులు కూడా చంద్రబాబు–పవన్ కళ్యాణ్ పాలనను మనస్ఫూర్తిగా ఇష్టపడుతున్నారని, అందుకే కూటమికి 164 స్థానాల భారీ మెజారిటీ ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు దుర్మార్గపు ఆలోచనలను వీడి, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు సహకరించాలని పిలుపునిచ్చారు.

వేట నిషేధ భృతి విడుదలతో మత్స్యకారుల ఆనందం

- శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య

చీరాల మే 19(మనసులో మాట).. మత్స్యకారుల సేవలో పథకం క్రింద ప్రభుత్వం వేట నిషేధ భృతి నిధుల విడుదల చేయడంతో మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. మంగళవారం పి ఎస్ ఆర్ నెల్లూరు జిల్లా,కావాలి మండలం, తుమ్మలపెంటలో మత్స్యకారులకు నిధులు విడుదల చేసే కార్యక్రమం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న సందర్భంగా బాపట్ల జిల్లాకు సంబంధించి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కొండయ్య తో పాటు, బాపట్ల, ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్ర వర్మ రాజు, రేపల్లె నియోజకవర్గం ఇంచార్జి అనగాని శివ ప్రసాద్, స్థానిక తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలకు చెందిన నాయకులు, మత్స్య శాఖ ఏ డి.గాలిదేవుడు మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ అభినవ దర్శన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- బి.ఎస్.పి పల్నాడు జిల్లా అధ్యక్షుడు భూదాల బాబురావు

నరసరావుపేట మే 19 (మనసులో మాట): భరోసా పార్టీ అధ్యక్షుడు, పాస్టర్ అభినవ దర్శన్‌పై జరిగిన దాడిని బహుజన సమాజ్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు భూదాల బాబురావు తీవ్రంగా ఖండించారు. మంగళవారం నరసరావుపేటలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భూదాల బాబురావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో దళిత క్రైస్తవులను ఎస్సీల జాబితాలో చేరుస్తామని కూటమి నాయకులు నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వాగ్దానాలను తుంగలో తొక్కడమే కాకుండా, దళిత క్రైస్తవులను టార్గెట్ చేస్తూ చర్చిలను కూల్చివేయడం, పాస్టర్లకు నోటీసులు పంపించడం వంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. భరోసా పార్టీ స్థాపించి క్రైస్తవుల్లో రాజకీయ అవగాహన పెంచుతూ వారికి రాజ్యాధికారమే లక్ష్యంగా ఉత్తరాంధ్రలో పాదయాత్ర చేస్తున్న పాస్టర్ అభినవ దర్శన్‌పై భౌతిక దాడి చేసి చంపేందుకు ప్రయత్నించడం అత్యంత హేయమైన చర్య.ఇలాంటి దాడులకు బహుజన సమాజ్ పార్టీ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తోంది.ఈ దుర్మార్గపు దాడికి పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు ఖమ్మంపాడు నాగవంశీ, వినుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాసిపోవు ఏసోబు, రొంపిచర్ల మండల అధ్యక్షుడు నందిగం చక్రవర్తి, నరసరావుపేట మండల అధ్యక్షుడు నమ్మక రమేష్ ముదిరాజ్, పార్టీ ముఖ్య నాయకులు మరియు మహిళా కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సంకురాత్రిపాడు మంచినీటి చెరువుకు మరమ్మత్తులు

నాదెండ్ల మే 19, మనసులోమాట, పల్నాడు జిల్లా, చిలకలూరిపేట నియోజకవర్గం నాదెండ్ల మండలములో సంకురాత్రిపాడు గ్రామములో, మంచి నీటి చెరువు కు వచ్చే డొంక రోడ్ మరమ్మత్తులు ముమ్మరంగా కొనసాగుసున్నవి, ఎన్నో సంత్సరాలుగా గ్రామములో ప్రజలు. ఈ చెరువు పై ఆధారపడి మంచినీళ్లు త్రాగుతున్నారు. చెరువుకు వచ్చే కాలవ పూడిక తీత క్రేన్ ల సహాయముతో కిలో మీటర్ల మేర పూడిక తీత కొనసాగుతున్న నేపథ్యములో.. పంచాయతీ వారు సహకారముతో చెరువు మరమ్మతులు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మురుకుట్ల సాంబశివరావు నాయకత్వమున చెరువు కరకట్టలు, చుట్టూ నాలుగు వైపులనుండి మట్టి తీసి, బాగుచేశారు,మంచినీటి విషయానకి వస్తే. నీళ్లు సరియినా రీతిలో లేవు.. నీరు పచ్చగా, మురికగా ఉండటం వలన, నీరు చాలా మంది, గ్రామ ప్రజలు ఆ నీరే.. వాడకట్టుకొనే తాగే పరిస్థితులు.. ప్లాట్ వాటర్.. చాలా మందికి సరిపడక మోకాళ్ళ నొప్పులతో బాధపడున్నారు.. దీనిని దృష్టిలోఉంచుకొని.. త్రాగు నీటి దిశగా, గ్రామ ప్రజలకు.. నీరు సరఫరా చేయ వాలిచినదిగా, పంచాయతీ వారిని కోరుకుంటూ న్నాము,మానవ మనుగడకు నీరు ప్రదానం కాబట్టి గ్రామ ప్రజలు నీరు అవసరం మేర, వినియోగించేకోవాలని, వృధా చేయకుండా, టాప్ లను కట్టివేసి.. అవసరమైనవాళ్లకు నీరు. అందించాలని, నీటిలో బ్లీచింగ్ వేయ వలిసినదిగా, పంచాయతీ వారిని.కోరుకుంటున్నాము,

వైసిపి డ్రామాలను ప్రజలు అసహ్యించుకుంటున్నారు

- టిడిపి నాయకులు మిస్టర్ గ్రాండ్ సుబ్బు ధ్వజం
- ఐదేళ్ల పాలనలో 8 సార్లు పెట్రో ధరలు పెంచిన జగన్ రెడ్డికి ధర్నాలు చేసే అర్హత లేదు
- ప్రపంచ సంక్షోభం వల్లే స్వల్ప మార్పు,గత ఎనిమిది నెలలుగా ధరలు పెంచని ఘనత కూటమి ప్రభుత్వానిదే
- నరసరావుపేటలో వైసిపి నేత గోపిరెడ్డి ద్వంద్వ నీతిపై తీవ్ర విమర్శలు

నరసరావుపేట మే 19 (మనసులో మాట): రాష్ట్రంలో అంతర్జాతీయ పరిస్థితుల వల్ల కేవలం మూడు రూపాయలు పెరిగిన పెట్రోల్ ధరలపై వైసిపి నాయకులు రోడ్ల మీదకు వచ్చి గాడిదలతో ప్రదర్శనలు చేస్తూ నానా యాగీ చేయడంపై తెలుగుదేశం పార్టీ నాయకులు మిస్టర్ గ్రాండ్ సుబ్బు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి చేస్తున్న ఈ చౌకబారు డ్రామాలను చూసి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలే అసహ్యించుకునే పరిస్థితులు వచ్చాయని ఆయన మండిపడ్డారు.ఈ సందర్భంగా మిస్టర్ గ్రాండ్ సుబ్బు మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పాలనలో దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏకంగా 8 సార్లు వ్యాట్, సెస్ల పేరుతో పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మోపారు. కానీ నేడు అంతర్జాతీయంగా ఉన్న యుద్ధ వాతావరణం, హార్మోజల్ సంధి మూసివేత కారణంగా ప్రపంచవ్యాప్తంగా 190 దేశాల్లో దాదాపు 90కి పైగా దేశాలలో ఇంధన సంక్షోభం ఏర్పడింది. గత ఎనిమిది నెలలుగా యుద్ధాలు జరుగుతున్నా ప్రజలపై భారం పడకుండా కాపాడిన కూటమి ప్రభుత్వం, ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా కేవలం కొద్ది మొత్తాన్ని మాత్రమే సవరించాల్సి వచ్చింది అని స్పష్టం చేశారు. పెట్రో ధరల పెంపు అనేది రాష్ట్ర ముఖ్యమంత్రి పరిధిలోనిది కాదని అది దేశ ప్రధానమంత్రి, అంతర్జాతీయ మార్కెట్లకు సంబంధించిన విషయమని గతంలో వైసిపి ముఖ్య నేత కొడాలి నాని స్వయంగా మాట్లాడిన వీడియోను ఈ సందర్భంగా గ్రాండ్ సుబ్బు మీడియాకు విడుదల చేశారు.మీ సొంత నాయకుడే ఇది కేంద్ర పరిధిలోని అంశమని చెప్తుంటే, మరి ఈరోజు వైసిపి నాయకులు ఏ మొహం పెట్టుకుని రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేస్తున్నారు? అని ఆయన ప్రశ్నించారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ వాణిజ్యపరంగా, అభివృద్ధి మరియు సంక్షేమంలో ముమ్ముందు స్థానంలో దూసుకుపోతోందని ఆయన తెలిపారు.రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటే ఓర్వలేక, శవాల మీద రాబందులు వాలినట్లుగా వైసిపి నేతలు ప్రతి చిన్న విషయానికి రోడ్లపైకి వస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజల్లో వైసిపికి 1% కూడా ఆదరణ లేదని, ఈ వైఖరి ఇలాగే కొనసాగితే 2029 ఎన్నికల్లో వైసిపికి కనీసం 10 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు.నరసరావుపేటలో నిన్న ధర్నా చేసిన వైసిపి నేత గోపిరెడ్డి వైఖరిని మిస్టర్ గ్రాండ్ సుబ్బు తీవ్రంగా తప్పుపట్టారు. మొన్నటికి మొన్న మోదీ పాలన బాగుందని, కూటమి ఎమ్మెల్యే నిర్ణయాన్ని సమర్థిస్తూ సైకిల్ ఎక్కిన గోపిరెడ్డి.. నిన్న మళ్లీ జగన్ రెడ్డి అదే సైకిల్ పక్కన పెట్టి రోడ్డుపై ధర్నాలకు దిగడం ఆయన ద్వంద్వ నీతికి అద్దం పడుతోంది అని విమర్శించారు.అయ్యా గోపిరెడ్డి మీరు అటు సైకిల్ ఎక్కుతారా, ఇటు రోడ్డెక్కుతారా? ముందు మీ కార్యకర్తలకు ఒక దిశా నిర్దేశం చేయండి. మీ వెనుకున్న వైసిపి కార్యకర్తలే 'మాకేంది ఈ కర్మ, మేమెందుకు రోడ్ల మీదకు రావడం' అని వాపోతున్నారు అని చమత్కరించారు. ఇప్పటికైనా వైసిపి నేతలు అనాలోచిత ధర్నాలు ఆపకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు.

చింతలతండా గ్రామంలో పోలీసులు విస్తృతంగా కార్డెన్ సెర్చ్ తనిఖీలు

సరైన పత్రాలు లేని 27 వాహనాలు, సీజ్ ఆయుధాలు స్వాధీనం

విజయపురిసౌత్,మే19, (మనసులోమాట) : పల్నాడు జిల్లా ఎస్పీ, గురజాల డీఎస్పీల ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం మాచర్ల మండలం చింతలతండా గ్రామంలో పోలీసులు విస్తృతంగా కార్డెన్ సెర్చ్ (మెరుపు తనిఖీలు) నిర్వహించారు.మాచర్ల రూరల్ సీఐ షేక్ నఫీస్ బాషా నేతృత్వంలో, విజయపురిసౌత్ ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు జరిగాయి. సరైన పత్రాలు లేని 24 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు, ఒక ట్రాక్టర్‌తో పాటు 14 గొడ్డళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగానే ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ఈ భారీ సర్చ్ ఆపరేషన్‌లో మాచర్ల పట్టణ సీఐ మహమ్మద్ నజీర్ బేగ్, ఆరుగురు ఎస్సైలు మరియు 40 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు ప్రజలను కోరారు.

పల్నాడు జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్జిల్లా దొంగల ముఠా అరెస్ట్

దాచేపల్లి మే 19 మనసులో మాట.. దాచేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గురజాల డీఎస్పీ మహేశ్వర రావు ఈ వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో రంగంలోకి దిగిన స్పెషల్ టీమ్స్.. నిందితులను చాకచక్యంగా అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. దాచేపల్లిలోని టీ స్టాల్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించడంతో ఈ ముఠా గుట్టు రట్టయింది. పట్టుబడిన నిందితులను కారంపూడి గ్రామానికి చెందిన బాబావాలి, యేసురాజుగా గుర్తించడం జరిగిందన్నారు. నిందితుడైన బాబావాలికి గతంలోనే 30 దొంగతనాల కేసులతో సంబంధం ఉంది. మరో నిందితుడు యేసురాజు కూడా గతంలో జైలుకు వెళ్లాడు. జైలులోనే వీరిద్దరికీ పరిచయం ఏర్పడింది. విడుదలైన తర్వాత మరో ఇద్దరితో కలిసి వీరు నలుగురు ఒక ముఠాగా ఏర్పడ్డారు. ఇద్దరు నేరుగా దొంగతనాలు చేస్తుండగా, మిగిలిన ఇద్దరు ఆ సొమ్మును దాచడం లేదా విక్రయించడం చేసేవారని.ఈ ముఠా ఇప్పటివరకు సుమారు 7 ప్రధాన దొంగతనాలు చేసినట్లు ఒప్పేసుకుంది. నిందితుల నుంచి రూ. 8 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, మరొకచోట దొంగిలించిన బైకు నగదుతో పాటు, నేరాలకు ఉపయోగించిన ఒక ఆటోను పోలీసులు స్వాధీనం డీఎస్పీ వెల్లడించారు. ఈ సమావేశంలో దాచేపల్లి సిఐ రాజేష్, ఎస్సై పాపారావు లు ఉన్నారు

రాష్ట్రస్థాయి రజకుల రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

గురజాల, మే 19 (మనసులో మాట): ఈనెల 24వ తారీఖు ఆదివారం రోజు దాచేపల్లి పట్టణంలో ని భాస్కర కళ్యాణ మండపం నందు రాష్ట్రస్థాయి రజకుల రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర రజక సంఘ సీనియర్ నాయకులు అక్కినపల్లి బాలయ్య కోరారు. సమావేశం ముఖ్య ఉద్దేశం రజక జాతి సుదీర్ఘ పోరాటం అయిన ఎస్సీ జాబితాలో చేర్చే అంశాలు మరియు ఉమ్మడి గుంటూరు జిల్లా పదవ తరగతిలో 550 మార్కులకు పైన సాధించిన రజక జాతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారం అందచేసే అంశాలు మరియు ఇతర అభివృద్ధికి సంబందించిన అంశాలు పై చర్చలు జరుపబడును అని ఆయన అన్నారు.సమావేశం అయిన వారిలో గురజాల రజక సంఘం నాయకులు మక్కెన శ్రీనివాసరావు, బండి శ్రీనివాసరావు , న్యాయవాది బండి నాగేశ్వరావు, కౌన్సిలర్ బండి రవి , కోయ పుల్లారావు, బండి శీను, కోయ శివ నాగేశ్వరావు వున్నారు.

గ్రాడ్యుయేషన్‌డే లో పాల్గొన్న అంగన్వాడి సూపర్వైజర్ కార్యకర్తలు

నాదెండ్ల మే 19, మనసులోమాట, కొత్త పుంతలలో అంగన్వాడి కేంద్రాలు, సూపర్వైజర్ పార్వతి: అంగన్వాడీ కేంద్రాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయని నాదెండ్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ పార్వతి అన్నారు. మండలంలోని గణపవరం శాంతినగర్, అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పార్వతి మాట్లాడుతూ పేద పిల్లల పాలన పాలన చూసుకుంటూ అక్షరాభ్యాసానికి పరిమితమైన అంగన్వాడి కేంద్రాల్లో ఇటీవల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అట్టహాసంగా జరుపుకుంటున్నారు అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలను ఐసిడిఎస్ అధికారులు అభివృద్ధి చేస్తూ ఆ కేంద్రాల్లో అక్షరాభ్యాసం పూర్తి చేసుకుంటున్న ఐదేళ్లలోపు పిల్లలకు ప్రోగ్రెస్ కార్డు ఇచ్చి ప్రాథమిక పాఠశాలలో అడ్మిషన్లు చేస్తున్నారన్నారు ఆయా విద్యార్థులు తల్లిదండ్రులకు సమక్షంలోనే గ్రేళ్లు ప్రకటించి గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తున్నామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ సెంటర్లలో డే స్కూల్ విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై

పోలీసులు తనిఖీలు

- రూ. 45.30 లక్షల నగదు సీజ్

- ఐటీ శాఖకు అప్పగింత

చిలకలూరిపేట రూరల్ మే 19 మనసులో మాట.. చిలకలూరిపేట రూరల్:పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పేట రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ తన సిబ్బందితో కలిసి మంగళవారం 19.05.2026 రాత్రి మండల పరిధిలోని తాతపూడి జాతీయ రహదారిపై ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా విజయవాడ నుండి చెన్నై వెళుతున్న ఐరా ట్రావెల్స్ బస్సును సోదా చేయగా, భారీగా నగదు పట్టుబడింది.బస్సులో ప్రయాణిస్తున్న నరసరావుపేటకు చెందిన షేక్ మొహమ్మద్ హనీఫ్ వద్ద ఎలాంటి ఆధారాలు లేని రూ. 45,30,000/- (నలభై ఐదు లక్షల ముప్పై వేల రూపాయల) నగదును పోలీసులు గుర్తించారు. సదరు వ్యక్తిని విచారించగా, ఈ డబ్బుతో బంగారం కొనడానికి చెన్నై వెళ్తున్నట్లు తెలిపాడు. అయితే, ఈ నగదుకు సంబంధించి అతని వద్ద ఎటువంటి సరైన రశీదులు కానీ, పత్రాలు కానీ లేకపోవడంతో పోలీసులు ఆ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన నగదును తదుపరి విచారణ నిమిత్తం విజయవాడలోని ఆదాయపు పన్ను (ఇన్కమ్ టాక్స్) శాఖ అధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎవరైనా చట్టవిరుద్ధంగా, అక్రమంగా నగదు తరలిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని ప్రజలను కోరారు.

యంత్ర పరికరాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు గడువు పొడిగింపు

కొల్లూరు మే 19(మనసులో మాట): సబ్సిడీ పై అందజేస్తున్న వ్యవసాయ యంత్ర పరికరాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే గడువును మరో 5 రోజులు పొడిగించారని ఏఓ బుష్ తెలిపారు. మంగళవారం ఏఓ కార్యాలయంలో బుష్ మాట్లాడుతూ 50 శాతం సబ్సిడీపై ఇచ్చే యంత్ర పరికరాల దరఖాస్తు గడువును 24వ తేదీ వరకు పొడిగించారన్నారు. రైతు సోదరులందరూ గమనించి అర్హులైన వారి వెంటనే రైతు సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఎమ్మెల్సీ అనంత బాబు చేతిలో హత్యకు గురైన

డ్రైవర్ సుబ్రహ్మణ్యం వర్ధంతి కార్యక్రమం

చిలకలూరిపేటమే 19 మనసులో మాట .. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, శాసన సభ్యులుప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు వారి క్యాంప్ కార్యాలయంలో వైసీపీ నేత, ఎమ్మెల్సీ అనంత బాబు చేతుల్లో హత్యకు గురైన డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీ మరియు బడుగు బలహీన వర్గాలపై అనేక దాడులు జరిగాయని విమర్శించారు. మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ బాబును వేధింపులకు గురిచేసి ఆయన మరణానికి కారణమయ్యారని పేర్కొన్నారు. అలాగే ఎమ్మెల్సీ అనంత బాబు డ్రైవర్‌గా పనిచేస్తున్న వీధి సుబ్రహ్మణ్యం దారుణ హత్యకు గురై, అనంతరం మృతదేహాన్ని అతని ఇంటి వద్ద పడవేసిన ఘటన రాష్ట్రాన్ని కలచివేసిందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఈ ఘటనలపై సరైన చర్యలు తీసుకోకుండా కేసులను నీరుగార్చారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హత్య కేసులో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని, దళితులు మరియు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలవడంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, ఉపాధ్యక్షులు మురుకొండ మల్లి బాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు,మున్సిపల్ మాజీ చైర్మన్ రఫాని, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండా వీరయ్య, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుల్లి చిన్న బాబు, మాజీ కౌన్సిలర్ షేక్ బేరింగ్ మౌలాలి, పుల్లగోర భరత్, షేక్ అజారుద్దీన్, క్లస్టర్ ఇంచార్జీలు కే.బీ రోడ్డు మస్తాన్ వలి, కొత్త కోటేశ్వరరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అద్దంకి అనిత బాయి, యూనిట్ ఇంచార్జీలు షేక్ కరీముల్లా (29వ వార్డు), అమ్మనబ్రోలు మాధవ్ సింగ్, వేటపాలెం సుభాని, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ రైల్వే స్టేషన్ లో పనిచేయని లిఫ్టులు

విజయవాడ మే 19 (మనసులో మాట)

ఆసియా ఖండంలోని అతిపెద్ద రైల్వే స్టేషన్ అయిన విజయవాడ రైల్వే స్టేషన్ లో మంగళవారం ఉదయం 7గంటల సమయంలో పార్సల్ ఆఫీస్ కి దగ్గర్లో ఉన్నటువంటి లిఫ్టులు, ఎక్సలేటర్ మొరాయించాయి.ఆ సమయంలో రైలు ప్రయాణం ఉన్నటువంటి వృద్ధులు,వికలాంగులు పసిపిల్లలతో ఉన్నటువంటి ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురి అయ్యారు. సంబంధిత శాఖ అధికారులు ప్రయాణికులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూడకుండా లిఫ్టు, ఎక్స్ లెటర్ రిపేర్ లో ఉన్నట్టు బోర్డులు పెట్టి వారికి సంబంధం లేనట్లు చేతులు దులుపుకున్నారు. ప్రయాణికులు అక్కడున్న ఉద్యోగులను ప్రశ్నించగా ఇది తరచూ జరుగుతూనే ఉంటుందని ఇది మామూలే అని ఆశ్చర్యకరమైన సమాధానాన్ని తెలియపరిచారు . దక్షిణ మధ్య రైల్వేలో విజయవాడ రైల్వే స్టేషన్ అతిపెద్ద జంక్షన్ అంతేకాకుండా ఆసియా ఖండంలో అతిపెద్ద రైల్వే స్టేషన్గా పేరు ఉంది ఇలాంటి రైల్వేస్టేషన్లో లిఫ్టు పనిచేయకుండా ఉండటం కేవలం అధికారులు నిర్లక్ష్యమే అని ప్రయాణికులు భావిస్తున్నారు. ఇబ్బందులకు గురైన ప్రయాణికులు రైల్వేకి

సంబంధించి నా అధికారులను ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లిఫ్ట్ లను ఎక్స్ లెటర్ లను రిపేరు చేయించ వలసిందిగా లేని పక్షంలో ప్రత్యామ్నాయ మార్గాలను ప్రయాణికులు కల్పించాలని కోరుకుంటున్నారు.

రేపటినుండి సచివాలయం వద్ద నిరసనలకు వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు...

ఒంగోలు మే 19 (మనసులో మాట)

ఉపాధి హామీ పనిలో శ్రామికులకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారాన్ని కై ఈనెల 20 నుంచి గ్రామ సచివాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నెరుసుల వెంకటేశ్వర్లు, కంకణాల ఆంజనేయులు పిలుపు నిచ్చారు. మంగళవారం ఆ సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎండలు మండుతున్నా, వడదెబ్బ తగులుతుందనే భయం ఉన్నా, కరువు కాలంలో కాస్త కడుపు నింపుకునేందుకు కష్టజీవులు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ పనులకు వెళుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే తలంపుతో ఉన్నందున రాష్ట్రాల మీదకు నిధుల భారం నెట్టి చేతులు దులుపుకుంటున్నదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తమ వాటా ప్రకారం రాష్ట్రంలో ఉపాధి హామీకి నిధులు కేటాయించలేమని ప్రకటించినందున ఉపాధి హామీ అమలు ఆందోళనకరంగా మారిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా 40% నిధులు కేటాయిస్తేనే మిగిలిన 60 శాతం కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తుందనీ, రాష్ట్రం కేటాయించకపోతే ఉపాధి చట్టం అటకెక్కుతుందని అన్నారు. అసలు విషయం చెప్పకుండా ఫేస్ యాప్ పేరుతో ఉపాధి శ్రామికులను గందరగోళం చేస్తున్నారని అన్నారు. ఉదయం 6 గంటలకు ఒకసారి తిరిగి 10 గంటల తర్వాత మరొకసారి రెండుసార్లు ఫేస్ యాప్ మస్టర్లు వేయటం, దానికి నెట్ సరిగ్గా లేకపోతే మరికొన్ని గంటల పాటు అక్కడే ఉండాల్సిన పరిస్థితి ఉంటుందని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో 12, ఒంటిగంట వరకు కూడా ఉండి ఎండ దెబ్బకు పడిపోతున్న పరిస్థితి ఏర్పడిందని, నిన్న సోమవారం బల్లికురవలో వడదెబ్బతో పని ప్రదేశంలోనే ఒకరు చనిపోయారనీ తెలిపారు. గతంలో వేసవికాలంలో మెడికల్ కిట్లు, టెంట్లు, మంచినీళ్లు, మజ్జిగ లాంటి సౌకర్యాలతో పాటు ఎండల తీవ్రతను బట్టి ప్రత్యేక అలవెన్స్ కూడా ఇచ్చేవారని తెలిపారు. ఇవన్నీ రద్దు చేసినందున కూలీలు క్రమంగా ఉపాధి హామీ పనులకు దూరం అయ్యే పరిస్థితులు వస్తున్నాయని అన్నారు. తక్షణమే రెండుసార్లు ఫోటోలు తీయాలనే నిబంధన రద్దు చేయాలని, గతంలో కల్పించిన సౌకర్యాలు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పాత ఉపాధి చట్టాన్ని కొనసాగిస్తూ, రాష్ట్రాల మీద భారాలు రద్దు చేయాలని, ఏడాదికి కుటుంబానికి 200 రోజులు, కనీస వేతనం 700 లకు పెంచాలని డిమాండ్ చేశారు. గత ఆరువారాల నుండి వేతన బకాయిలు విడుదల కాలేదని, తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం గ్రామ సచివాలయాల వద్ద ధర్నాలు, నిరసనలు, వినతి పత్రాలు ఇవ్వడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలని ఉపాధి శ్రామికులందరికీ వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తగిన విధంగా స్పందించకపోతే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.

అరవింద బాబు అవినీతి, అక్రమాలపై వైసిపి ధ్వజం

- ధరల పెంపుపై అబద్ధాలు చెప్తే ఊరుకోం: డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
- నియోజకవర్గంలో విచ్చలవిడిగా గంజాయి, పేకాట శిబిరాలు, దందాలు
- దమ్ముంటే వచ్చే ఎన్నికల్లో టికెట్ తెచ్చుకుని పోటీ చేయాలని సవాల్

నరసరావుపేట మే 19 (మనసులో మాట): నరసరావుపేట నియోజకవర్గంలో కూటమి ఎమ్మెల్యే అరవింద బాబు అండతో ఆయన అనుచరులు విచ్చలవిడి అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం స్థానిక గుంటూరు రోడ్డులోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో పెట్రోల్, డీజిల్ ధరలపై రూ.31 పెంచారంటూ ఎమ్మెల్యే అరవింద బాబు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ధరల పెంపు అంతా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని, గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి కేవలం రోడ్డు సెస్సు నిమిత్తం ఒక్క రూపాయి మాత్రమే పెంచారని స్పష్టం చేశారు. కానీ చంద్రబాబు నాయుడు తన గత ప్రభుత్వ హయాంలో అదనంగా 4 శాతం వ్యాట్ టాక్స్ విధించి ప్రజలపై భారం మోపిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తమిళనాడు, కర్ణాటక బోర్డర్లలో పాదయాత్ర చేస్తూ ధరలు సగానికి తగ్గిస్తామని హామీ ఇచ్చిన లోకేష్ బాబు, ఇప్పుడు కేంద్రంలో భాగస్వామిగా ఉండి కూడా ఎందుకు ధరలు తగ్గించడం లేదని సూటిగా నిలదీశారు.రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చాక క్రైమ్ రేట్ విపరీతంగా పెరిగిపోయిందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయన్నారు. మహిళలపై హత్యలు, అత్యాచారాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని, మానవ అక్రమ రవాణాలో మూడో స్థానంలో నిలిచిందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోనే సోషల్ మీడియా ద్వారా ఫేక్ ప్రచారాలు చేయడంలో టిడిపి 45 శాతం అగ్రగామిగా ఉందన్నారు. రాష్ట్రంలో దళితులపై దాడులు నిత్యకృత్యమయ్యాయని, రఘురామకృష్ణంరాజు లాంటి నేతల అరాచకాలకు అంతం లేకుండా పోయిందని మండిపడ్డారు.ఇక నరసరావుపేట విషయానికొస్తే ఎమ్మెల్యే అరవింద బాబుకు లెక్కలు తెలియవని, అందుకే ఆయనను ప్రజలు అరబంద్ర బాబు అని పిలుచుకుంటున్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కరోనా సమయంలో తానేదో ఒంటరిగా సేవలు చేశానని చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. ఆ నాడు నియోజకవర్గంలో 200 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసి, ఆక్సిజన్ సిలిండర్లు పంపిణీ చేసి, ప్రైవేట్ స్పెషలిస్ట్ డాక్టర్లతో ఉచిత వైద్యం అందించిన ఘనత తమదేనని గుర్తు చేశారు.

ప్రస్తుతం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనుచరుల ఆధ్వర్యంలో విచ్చలవిడిగా వ్యభిచార గృహాలు, పేకాట శిబిరాలు, గంజాయి అమ్మకాలు సాగుతున్నాయని ఆరోపించారు. స్వయంగా ఎస్పీ గారే మూడు చోట్ల పేకాట శిబిరాలను పట్టుకుంటే, ఎమ్మెల్యే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి బాత్రూమ్‌లో దాక్కున్నారని ఎద్దేవా చేశారు. పట్టణంలో రూ.10 కోట్ల ద్వారకా గ్రూపుల కుంభకోణం జరిగిందని కలెక్టర్ గారు స్వయంగా చెప్పినా, ఎమ్మెల్యే ప్రమేయం వల్లే కేసు ముందుకు సాగడం లేదని, గ్రూపు సంతకానికి రూ.50 వేలు వసూలు చేస్తున్నారన్నారు. అన్నవరం సొసైటీ పీఏసీ అధ్యక్షుడు రూ.6 లక్షలు అక్రమంగా డ్రా చేస్తే, దానిపై విచారణ జరపవద్దని అధికారులకు లేఖ రాసింది ఎమ్మెల్యే కాదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అక్రమాలకు చెక్ పెట్టేందుకే లోకేష్ బాబు సొంతంగా ఒక పీఏ ను నియమించాల్సి వచ్చిందన్నారు.విలేకరి ముసుగులో ఉన్న ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు పోలీస్ స్టేషన్లలో అసహ్యకరమైన 'దాడీ-డాటర్' పంచాయతీలు, సెటిల్మెంట్లు చేస్తున్నాడని దుయ్యబట్టారు. ఏరియా ఆసుపత్రిలో డెలివరీకి రూ.3000 వసూలు చేస్తున్నాడని, నెలకు రూ.10 వేల సంపాదన లేని ఆ వ్యక్తి ఐదు అంతస్తుల బిల్డింగ్ ఎలా కట్టాడో సమాధానం చెప్పాలన్నారు. లింగంగుంట్లలో సాయిబాబా గుడి కడతానని స్థలాన్ని ఆక్రమించి, ఆ ఫెన్సింగ్ తీయాలంటే రూ.20 లక్షలు ఇవ్వాలని ప్రజలను డిమాండ్ చేస్తున్నాడన్నారు. సదరు విలేకరి సొంత కూటమి ఎంపీపైనే వ్యతిరేక వార్తలు రాస్తుంటే, ఆ ఎంపీ అతని అక్రిడేషన్ రద్దు చేయాలని లేఖ రాసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మున్సిపాలిటీలో కొత్త కమిషనర్ వచ్చేలోపే లక్షల రూపాయలు డ్రా చేసుకున్నారని ఆరోపించారు. అవినీతి, అక్రమాలపై తమకు మాట్లాడే నైతిక అర్హత లేదన్న డాక్టర్ గోపిరెడ్డి అరవింద బాబూ నీకు దమ్ముంటే రాబోయే ఎన్నికల్లో కూటమి తరపున టికెట్ తెచ్చుకుని తిరిగి పోటీ చేయి, తేల్చుకుందాం అంటూ సవాల్ విసిరారు.

రేపటి నుండి సచివాలయం వద్ద నిరసనలకు

వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు

ఒంగోలు మే 19 (మనసులో మాట).. ఉపాధి హామీ పనిలో శ్రామికులకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారాన్ని కై ఈనెల 20 నుంచి గ్రామ సచివాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నెరుసుల వెంకటేశ్వర్లు, కంకణాల ఆంజనేయులు పిలుపు నిచ్చారు. మంగళవారం ఆ సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎండలు మండుతున్నా, వడదెబ్బ తగులుతుందనే భయం ఉన్నా, కరువు కాలంలో కాస్త కడుపు నింపుకునేందుకు కష్టజీవులు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ పనులకు వెళుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే తలంపుతో ఉన్నందున రాష్ట్రాల మీదకు నిధుల భారం నెట్టి చేతులు దులుపుకుంటున్నదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తమ వాటా ప్రకారం రాష్ట్రంలో ఉపాధి హామీకి నిధులు కేటాయించలేమని ప్రకటించినందున ఉపాధి హామీ అమలు ఆందోళనకరంగా మారిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా 40% నిధులు కేటాయిస్తేనే మిగిలిన 60 శాతం కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తుందనీ, రాష్ట్రం కేటాయించకపోతే ఉపాధి చట్టం అటకెక్కుతుందని అన్నారు. అసలు విషయం చెప్పకుండా ఫేస్ యాప్ పేరుతో ఉపాధి శ్రామికులను గందరగోళం చేస్తున్నారని అన్నారు. ఉదయం 6 గంటలకు ఒకసారి తిరిగి 10 గంటల తర్వాత మరొకసారి రెండుసార్లు ఫేస్ యాప్ మస్టర్లు వేయటం, దానికి నెట్ సరిగ్గా లేకపోతే మరికొన్ని గంటల పాటు అక్కడే ఉండాల్సిన పరిస్థితి ఉంటుందని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో 12, ఒంటిగంట వరకు కూడా ఉండి ఎండ దెబ్బకు పడిపోతున్న పరిస్థితి ఏర్పడిందని, నిన్న సోమవారం బల్లికురవలో వడదెబ్బతో పని ప్రదేశంలోనే ఒకరు చనిపోయారనీ తెలిపారు. గతంలో వేసవికాలంలో మెడికల్ కిట్లు, టెంట్లు, మంచినీళ్లు, మజ్జిగ లాంటి సౌకర్యాలతో పాటు ఎండల తీవ్రతను బట్టి ప్రత్యేక అలవెన్స్ కూడా ఇచ్చేవారని తెలిపారు. ఇవన్నీ రద్దు చేసినందున కూలీలు క్రమంగా ఉపాధి హామీ పనులకు దూరం అయ్యే పరిస్థితులు వస్తున్నాయని అన్నారు. తక్షణమే రెండుసార్లు ఫోటోలు తీయాలనే నిబంధన రద్దు చేయాలని, గతంలో కల్పించిన సౌకర్యాలు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పాత ఉపాధి చట్టాన్ని కొనసాగిస్తూ, రాష్ట్రాల మీద భారాలు రద్దు చేయాలని, ఏడాదికి కుటుంబానికి 200 రోజులు, కనీస వేతనం 700 లకు పెంచాలని డిమాండ్ చేశారు. గత ఆరువారాల నుండి వేతన బకాయిలు విడుదల కాలేదని, తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం గ్రామ సచివాలయాల వద్ద ధర్నాలు, నిరసనలు, వినతి పత్రాలు ఇవ్వడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలని ఉపాధి శ్రామికులందరికీ వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తగిన విధంగా స్పందించకపోతే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.

ఆర్థిక ఇబ్బందులున్నా, సంక్షేమం అమలులో వెనకడుగు వేయం

- స్పష్టం చేసిన ఎమ్మెల్యే ఇంటూరి - కూటమి ప్రభుత్వంలోనే మత్స్యకారులకు మేలు జరిగింది
- సముద్రతీర గ్రామాలను చక్కగా అభివృద్ధి చేస్తున్నాం
- మత్స్యకారుల సేవలో.. పథకం నిధులు విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు
- కందుకూరు నియోజకవర్గంలో 2,482 కుటుంబాలకు 4.96 కోట్లు విడుదల

కందుకూరు మే 19 (మనసులో మాట.. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా, వేట విరామ సమయంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న నిధులు రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం విడుదల కాగా.... ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని అలగాయపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఒక్కో లబ్ధిదారు కుటుంబానికి 20 వేల రూపాయల చొప్పున అందిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ....లి ఉలవపాడు మండలంలో 2,230 కుటుంబాలకు 4. 46 కోట్ల రూపాయలు, గుడ్లూరు మండలంలో 252 కుటుంబాలకు 50.4 లక్షలు విడుదలైనట్లు తెలిపారు. మొత్తంగా కందుకూరు నియోజకవర్గంలోని 2,482 మత్స్యకార కుటుంబాల ఖాతాల్లో 4.96 కోట్లు జమ అయ్యాయని వివరించారు. 217 జీవో రద్దు, వేట సమయంలో ఆర్థిక సహాయం, బోట్ల రిజిస్ట్రేషన్, హైస్పీడ్ బోట్ల నిషేధం లాంటి విషయాలలో కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని నాగేశ్వరరావు తెలిపారు. గత ప్రభుత్వంలో మత్స్యకార గ్రామాలలో అభివృద్ధి పనులు జరగలేదని, తమ ప్రభుత్వంలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం, తాగు సాగునీటి వసతి, స్మశానాల అభివృద్ధి, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. గత ఎన్నికల్లో మత్స్యకార కుటుంబాలు తనకు అండగా నిలిచాయని ఎమ్మెల్యే గారు చెబుతూ.... వారు తన దృష్టికి తీసుకువస్తున్న ప్రతి చిన్న సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తున్నట్లు తెలియజేశారు. మత్స్యకారుల కోసం రామాయపట్నం సమీపంలో 4.5 ఎకరాల విస్తీర్ణంలో, సుమారు 28 కోట్ల రూపాయలతో జెట్టి నిర్మాణాన్ని చేపడుతున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. దీనివల్ల బోట్లు నిలుపుదల, అన్‌లోడింగ్, ప్లాట్ ఫారం లాంటి ఆధునిక వసతులు అందుబాటులోకి వస్తాయన్నారు. మత్స్యకార సేవలో.. పథకం ద్వారా నిధులు తమ అందరికీ ఖాతాల్లో జమ అయ్యాయని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ... ఎమ్మెల్యే నాగేశ్వరరావు, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి ఎమ్మెల్యే, నాయకులు కలిసి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, తహసిల్దార్ రవిశంకర్, మత్స్యశాఖ డీఓ రమేష్, మండల టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీను, ఉపాధ్యక్షుడు కన్నా ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలటూరి ఆదాము, క్లస్టర్ ఇంచార్జ్ పోలుబోయిన శ్రీను, పార్టీ నాయకులు వాయిల శ్రీను, జాలమ్మ, వెంకట్రామిరెడ్డి, శ్రీకాంత్, కాటంగారి యానాది, బాలమురళి, రామదాసు, పోలిశెట్టి, చెంచురామిరెడ్డి, కొల్లి రమణ, పిగిలి రమణ, తేజ, అన్ని గ్రామ పార్టీల అధ్యక్షులు, అనుబంధ కమిటీల నాయకులు పాల్గొన్నారు.

బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న హెచ్ఎం ఉపాధ్యాయులు

నాదెండ్ల మే 19, మనసులోమాట,అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యాబోధన, కిషోర్ ప్రధాన ఉపాధ్యాయులు : ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నారని చిరుమామిళ్ల నడికట్టు రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేకల కిషోర్ అన్నారు. మండలంలోని గొరిజవోలు గ్రామంలో మంగళవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా మెరుగైన ఫలితాలు సాధించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి అన్నారు. పిల్లల తల్లిదండ్రులు అధిక ఫీజులు చెల్లించి తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపించకుండా విద్యార్థులకు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపించాలి అన్నారు. పాఠశాలకు విద్యార్థులను చేరవేసేందుకు నరసరావుపేట డిపో నుండి చిరుమామిళ్ల నడికట్ట రామారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకుగొరిజవోలు మీదుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కలదు అన్నారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు విద్యార్థులకు చేరాలంటే పిల్లలు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలి అన్నారు. చిరుమామిళ్ల నడికట్టు రామిరెడ్డి జిల్లా పరిషత్ పాఠశాల ప్రారంభం నుండి ఇప్పటివరకు ఉత్తమ ఫలితాలు సాధించి ఈ పాఠశాల రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తూ వస్తుంది అన్నారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతోమంది ఉన్నత స్థాయికి ఎదిగారు అన్నారు. అనంతరం డోర్ టు డోర్ క్యాంపు నిర్వహించి విద్యార్థులు తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల ప్రవేశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు ఎక్సైజ్ నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన డి మౌలాలి

కందుకూరు మే 19 (మనసులో మాట).. కందుకూరు ఎక్సైజ్ నూతన సిఐగా డి మౌలాలి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్ఐలు రేవతి, తేజేశ్వర్ కూడా ఉన్నారు.

నాణ్యమైన సూక్ష్మ పోషకాలతో సంపూర్ణ ఆరోగ్యం

పోషకాహారం తింటున్న చిన్నారులు

నాదెండ్ల మే 19, మనసులోమాట, సంపూర్ణ ఆరోగ్యానికి సూక్ష్మ పోషకాలు ఎంతో అవసరం దురదృష్టవశాత్తు భారత్ వంటి దేశాల్లో పోషకాహారాలు లేని కారణంగా ఎంతోమంది వ్యాధిబారణ పడుతున్నారు సూక్ష్మ పోషకాలను మేళ్ల మించిన ఆహార ఉత్పత్తులతో ఈ సమస్యను అధిగమించే అవకాశం ఉంది ప్రపంచవ్యాప్తంగా సుమారు 39 కోట్ల మంది చిన్నారులు వయసుకు తగిన ఎత్తు బరువు ఉండటం లేదని ప్రపంచ ఆరోగ్య సమస్త నివేదిక తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పేద మధ్య ఆదాయ దేశాల్లోనే ఐదేళ్లలోపు చిన్నారులు దాదాపు సగం మరణాలు పోషకాహార లోపంతో ముడి పడినవేనని అదే వెల్లడించింది. భారత్లోనూ సూక్ష్మ పోషకాలు ముఖ్యంగా ఐరన్ దాతలు చిన్నారులు 67 గర్భిణీలో 52 యుక్త వయసు పురుషుల్లో 25 రక్తహీనతతో బాధపడుతున్నట్లు ఐదవ జాతీయ సర్వేలో వెళ్లడైంది. చాలామంది పెద్దలు ఉరుకులు పరుగులు జీవనశైలికి అలవాటు పటం సమతుల ఆహారాన్ని తీసుకోకపోవడం అనారోగ్య చిరుతనులకు అలవాటు పడటం మూలన సూక్ష్మ పోషకాల లోపంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లబ్దిదారులందరికి ఐరన్ దాతవను నేలవించిన బియ్యాన్ని (పోర్ట్ ఫైడ్) అందించేందుకు కేంద్రం నడుము బిగించింది. ప్రజల రోజు తినే ఆహార పదార్థాలకు సూక్ష్మ పోషకాలను విటమిన్లు మినరల్స్ ను చోడించి వాటిని మరింత బలవద్దకంగా మార్చడమే ఫుడ్ పోర్ట్ లొకేషన్ దేశంలో రక్తహీనత సమస్యను అధిగమించడానికి ఈ ప్రక్రియ ఇతరుదికంగా తోడ్పడుతుందని జాతీయ పోషకాహార సం(ఎన్ఐఎన్) సూచించింది ప్రపంచంలో 75 అయోడిన్ మేళా మించిన ఉప్పును వాడుతుండట. వల్ల అనేక వ్యాధులు దగ్గు ముఖం పట్టినట్లు నివేదిక వెల్లడించింది. ఢిల్లీ ఎయిమ్స్ లో రక్తహీనతపై పరిశోధనలు చేస్తున్న శాస్త్ర వేత్తలు ఐరన్ దాతువును మేలవించిన బియ్యాన్ని తిన్నవారిలో హిమోగ్లో చిన్ స్థాయిలో పెరుగుతున్నట్లు వెల్లడించారు దేశంలో సమగ్ర సిస్టభివృద్ధి పథకం ద్వారా చిన్నారులకు సూక్ష్మ పోషకాలు మేలవించిన బాలామృతాన్ని అందిస్తున్నారు ఇందులో పిల్లల ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయని స్విట్జర్లాండ్ అధ్యయనకర్తలు వెల్లడించారు అయినప్పటికీ దీన్ని చాలా మంది వినియోగించడం లేదు, కొందరు ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులు చిన్నారులకు దీన్ని సిఫార్సు చేయకపోవడం బాధాకరం ఐరన్ దాతోను మేలమించిన (ఫోర్ట్ ఫైడ్) బియ్యాన్ని మన రాష్ట్రంలో విజయనగరం ప్రజా పంపిణీ వ్యవస్థద్వారా పంపిణీ చేస్తున్నారు ఈ బియ్యం గురించి సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలామంది ఉపయోగించడం లేదు. తల సేమియా సికిల్ సెల్ బాధితులు ఐరన్ మిశ్రిత బియ్యాన్ని తీసుకోకూ డదు కాబట్టి వారికి మరో రకం బియ్యాన్ని అందించాలని కేంద్ర ప్రభుత్వానికి పలువురు సూచించారు. చాలా ల సూక్ష్మ పోషకాల కలిపిన ఆహార ఉత్పత్తులను దీర్ఘకాలం పాటు వినియోగించడం వల్లే ఏమైనా ఆర్యక సమస్యలు వస్తాయన్నది తెలియడం లేదు. ఆ దశగా భారత ఆహార భద్రత ప్రమాణాలు ప్రాధికార సం(ఎఫ్ ఎస్ ఐ ఏ) అధ్యాయనం చేపట్టవలసిన అవసరం ఉంది. రక్తహీనతలేని భారతను" సహకారం చేసుకోవాలంటే అన్ని ప్రభుత్వ విద్యాలయాల్లో చదివే వారికి ఐరన్ దాతువును మేలవించిన బియ్యంతో తయారైన ఆహారాన్ని వడ్డించాలి బాలామృతం ఎక్కడ వృధా కాకుండా పిల్లలందరికీ దాన్ని అందించేలాశిశుసంక్షేమ శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. ఇటీవల కాలంలో విటమిన్లు మినరల్స్ కలిపిన ఆహార పదార్థాలకు ఆదరణ ఆదరణ పెరుగుతుంది వాటి నాణ్యత ఆరోగ్యం పై చూపే ప్రభావం గురించి ప్రజల్లో సరైన అవగాహన ఉండటం లేదు, అధికారులు ఇటు వంటి ఉత్పత్తులపై నిగాపించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందరికీ పోషకాహార కల్పిన ఆహార ఉత్పత్తులను అందించలేవు. నది చాలా ఆర్థిక భారంతో కూడిన కూడుకున్న పని కాబట్టి మార్కెట్లో ఎటువంటి రసాయనాలు లేని స్వచ్ఛమైన ఆహార ఉత్పత్తులు అందుబాటులు ఉండేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. ప్రజల ఆహారంలో భాగంగా రకరకాల పండ్లు కూరగాయలను తినేందుక 3. ప్రాధాన్యత ఇవ్వాలి సమతుల్య ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అందరు గ్రహించినప పుడే ఆరోగ్యభారత్ సహకారం దిశగా అడుగులు పడతాయి.

పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

చిన్నారుల్లో సృజనాత్మకత పెరగాలంటే పుస్తక పఠనం తప్పనిసరి

నాదెండ్ల మే 19, మనసులోమాట, విద్యార్థుల సమగ్ర వికాసానికి పాఠ్యాంశం, బోధన తో పాటు వారిలో ఉన్న సృజనాత్మక నైపుణ్యాలను వెలికి తీయటానికి బాల సాహిత్యం పట్టణాభివృద్ధి పెంపొందించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషి చేయవలసిన అవసరం ఉంది. సృజనాత్మక పిల్లల సృజనాత్మక అంశాలకు సంబంధించి కథలు, కవితలు, పద్యాలు, వ్యాసాలు లాంటి వాటిపై రచనలు చేస్తూ ఉండటం కూడా ఒక మంచి ప్రయత్నం నేటి బాలలే రేప టి పౌరులు కాబట్టి, నేటి బాలలు అన్ని రంగాల్లో శారీరకంగా, మానసికంగా, అభివృద్ధి చెందేలా చూడవలసిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లి దండ్రులపై ఉంది. నేటి చిన్నారుల బాలలకు చదువుతోపాటు ఆటపాటలపై పుస్తకం పఠనంపై ప్రత్యేక ఇష్టం కలిగేలా తయారు చేయవలసిన బాధ్యత మన మీద ఉంది. ఆటలు, శారీరిక వికాసాన్ని పుస్తకం చదవడం వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఉపయోగపడతాయి. పుస్తక పఠనం చేయగల పిల్లలు చదువులో కూడా ముందుంటారని అందరికీ తెలిసిందే, అందుకోసం బాల సాహిత్యం చదవడానికి ప్రయత్నించవలసిన అవసరం ఎంతైనా ఉంది. పిల్లల్లో పుస్తకం చదివే అలవాటు, ప్రోత్సహించడంలో భాగంగా ప్రతి సంవత్సరం అంతర్జాతీయ పుస్తక దినోత్సవం జరుపుకుంటారు.

పుస్తక పఠనం చేస్తున్న చిన్నారులు..

ప్రపంచవ్యాప్తంగా పిల్లలను అమితంగా ఆకర్షణ చేసిన ఈ లిటిల్ మరేడు పుస్తకం రాశి పిల్లలకు చాలా ఇష్టమైన వాడిగా మారారు. మనదేశంలో కూడా బాలసాహిత్యం కొరకు పూర్వకాలం నుండి కూడా ప్రత్యేక కథలు ఉన్నట్లు మనం గుర్తించవచ్చు. అందుకు మంచి ఉదాహరణగా పంచతంత్రం చెప్పవచ్చు. విద్యాబుద్ధులతో, ఆటపాటలతో ఆనందంగా సాగే బాల్యదశ ప్రతి మనిషి జీవితంలో మరుపురాని మధుర స్మృతిగా ఉండాలంటే చిన్ననాటి నుండే మంచి అలవాట్లు నేర్పుతూ ఉండాలి. చిన్నారులు బొమ్మలతో కూడిన కథలు, పుస్తకాలు చదవడం వల్ల జ్ఞానం పెరగడమే కాక భాషా పరిజ్ఞానం, భాష మీద ఆసక్తి పెరగడంతో ఏకాగ్రత కూడా పెరుగుతుంది. విద్యార్థుల సమగ్ర వికాసానికి పాఠ్యాంశం, బోధనతోపాటు వారిలో ఉన్న సృజనాత్మక నైపుణ్యాలను వెలిక్ తీయడానికి బాల సాహిత్యం పట్టణాభి రుషి పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తల్లిదండ్రులు కృషి చేయవలసిన అవసరం ఉంది. పిల్లల సృజనాత్మక అంశాలకు సంబంధించి కథలు, "వితలు, పద్యాలు, వ్యాసాలు లాంటి వాటిపై రచనలు చేస్తూ ఉండటం కూడా ఒక మంచి ప్రయత్నం, మనం ఎంతగా అభివృద్ధి చెందిన పుస్తకాలు లేని సమాజాన్ని ఊహించలేము పుస్తకం హస్తభూషణం కాబట్టి ఎప్పుడు పిల్లల చేతిలో ఏదో ఒక పుస్తకం ఉండేలా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చూడాలి, నేటి బాలలే రేపటి పౌరులు పిల్లలకు సరైన దిశ నిర్దేశం కోసం సంస్కారంతోపాటు సాహిత్యం సాహిత్యం దోహదపడుతుంది. ప్రత్యేకంగా పుస్తకాలు ముద్రించటం, పంపిణీ చేయటం లాంటి బాధ్యత నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా సాహిత కై అకాడమీ లాంటి వారు జాతీయ సంస్థలు స్వచ్ఛమైన మనసు కలిగిన వారు ఈ మధ్యకాలంలో చేశారు పాఠశాలల్లో బాలల గ్రంథాలయాలు ఏర్పాటు చేసుకొని ప్రతి విద్యార్థి చదివేలా ప్రోత్సహించాలి చిన్నారులకు ప్రతి సందర్భంలో పుస్తకాలన-బహుమతిగా ఇచ్చి చదివించేలా అందరూ ప్రోత్సహించాలి.